ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 12.02.2025 | సంపుటి : 11 సంచిక : 212 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370








## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

**లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వెల్లడి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా,

మిగతా 2లో..



## నిరాశ, నిస్పృహలో ఉన్నాం

**ఇందులో దాపరికమేమీ లేదు**


**అసెంబ్లీ, పార్లమెంట్‌లో ఓటమి వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీనుంచి తప్పుకున్నాం**

**మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని

మిగతా 2లో..

## ఎస్సీ వర్గీకరణలో సీఎం కమిట్‌మెంట్ గొప్పది



### అభినందించిన మందకృష్ణ మాదిగ

- ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏబీసీడీలుగా వర్గీకరించండి
- సీఎంకు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

- ఎస్సీ వర్గీకరణలో న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశాం
- మాదిగ, దాని ఉపకులాలకు మేలు చేసే లక్ష్యంతో ఉన్నాం : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యి లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం.

మిగతా 2లో..

సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించాం రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేసే లక్ష్యంతో ఉన్నాం కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయ కమిషన్ వేసి అధ్యయనం చేయించాం. వేగంగా నివేదిక తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెం బ్లీలో ప్రవేశపెట్టాం .ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశాం"
– సీఎం రేవంత్ రెడ్డి

'ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం జరుగుతోంది. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎంకు ధన్యవాదాలు. ఎన్నో సందర్భాల్లో రేవంత్‌రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారు. రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయి. కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశాం.'
– మందకృష్ణ మాదిగ

## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

**నగరంలో 'ఐటీ రంగంలో వెల్లువలా అవకాశాలు: మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హెచ్ఐసీసీలో 32వ హైసియా (హైదరాబాద్ స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్) సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు.ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నాయని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో

మిగతా 2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు ఖాయం

**వారికి ప్రజలే బుద్ధి చెబుతారు : కేసీఆర్**



**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో పాటు పలువురు నాయకులు ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కేసీఆర్

మిగతా 2లో..

## బీసీ జనాభా తగ్గింది

**'స్థానిక' ఎన్నికల్లో ఏకగ్రీవం కోసం కుట్రలు**

**ఖమ్మం జిల్లా భారాస నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్**



**ఖమ్మం(జనంసాక్షి):** పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు.ఆ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత భారాస ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని, పువ్వాడ అజయ్ వంటి మంచి నాయకుడు ఓడిపోవడం బాధాకరమని అన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా భారాస నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు."తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చింది. జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల వల్ల భారాసకు నష్టం జరిగింది. ఓడిపోయినా కూడా ప్రజలకు కష్టం వస్తే భారాస నాయకులు, శ్రేణులు ఏడాది కాలంగా ప్రజలకు అండగా ఉంటున్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చారు.

మిగతా 2లో..

## సర్వేలో పాల్గొనని మీరా విమర్శించేది!

**ముందు కులగణనలో పాల్గొనండి**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు దరఖాస్తు పత్రాలను పంపిన మంత్రి పొన్నం**



**కరీంనగర్(జనంసాక్షి):**బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే..

మిగతా 2లో..

## కుంభమేళాకు వెళ్లి తిరిగొస్తుండగా ఘోరం

**మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది తెలంగాణ వాసుల మృతి**



- మినీ బస్సు సిమెంట్ ట్రక్కును ఢీకొట్టడంతో ఘటన
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సు సిమెంట్ ట్రక్కు ను ఢీకొట్టిన సంఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు.. ఘటనా స్థలంలో ఏడుగురి మృతి చెందగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు చనిపోయారు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలుస్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు.ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని..

మిగతా 2లో..

### నిండిపోయిన రైళ్లు

**అసహనంతో ట్రెన్‌పై దాడి చేసిన ప్రయాణికులు**

**నో వెహికిల్ జోన్‌గా కుంభమేళా**

**మాఘపౌర్ణమితో కుంభమేళాకు పెరగనున్న రద్దీ నేపథ్యంలో ఆంక్షలు**

**రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లపై సీఎం సమీక్ష**



2లో

మెడికల్ పిజిలో స్థానిక కోటా వ్యవహారం

## హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సవాల్

**విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం వినతి**

**విచారణ చేపడతామన్న సుప్రీం**

**కేసు ఏప్రిల్ 4కు వాయిదా**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అనుమతించింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ ఇటీవల జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తమ పిటీషన్‌పై విచారణను

మిగతా 2లో..

**ఫలితాల తర్వాత ఈవీఎంలోని సమాచారాన్ని**

### తొలగించొద్దు

**ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు**

2లో



## ఏఐతో ఉద్యోగాలు పోవు

**పుకార్లు నమ్మొద్దు • ఏఐ యాక్షన్ కమిటీ సమావేశంలో మోదీ**

**పారిస్(జనంసాక్షి):**కృత్రిమ మేధ (ఏఐ) విషయంలో దేశాలన్నీ ఐక్యంగా ముందుకెళ్లాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఏఐ పరిజ్ఞానంతో వచ్చే మార్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ఆయన.. పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పలు దేశాల అధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రసం గించారు "ఏఐ వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయి. సాంకేతికత మానవ జాతికి ఉపయోగకరంగా ఉండాలంటే.. అది స్థానికంగా నెలకొన్న వ్యవస్థల్లోకి పాతుకొని పోవాలి. అందుబాటు ధరలో 140 కోట్ల మంది ప్రజల కోసం భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విజయవంతంగా నిర్మించింది. ప్రస్తుతం ఏఐతో ఉద్యోగాలు పోతాయనే వదంతులు ప్రచారంలో ఉన్నాయి. చరిత్ర చూస్తే.. పని ఎప్పుడూ ఉంటుంది. అయితే పనిచేసే పద్ధతిలో మార్పులు వస్తుంటాయి. కొత్తరకం ఉద్యోగాల సృష్టి జరుగుతోంది. వాటిని అందిపుచ్చుకోవడం కోసం స్కిల్లింగ్ , రీస్కిల్లింగ్ అవసరం. ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నతావకాశాలుంటాయి" అని మోదీ అన్నారు. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా భారత్ ముందుకెళ్తోందని తెలిపారు."సుపరిపాలన అంటే ప్రత్యర్థులను ఎదుర్కోవడం, ప్రమాదాలు రాకుండా చూసుకోవడం మాత్రమే కాదు.

మిగతా 2లో..

**శిలాజేతర ఇంధన వినియోగంలో**

### దూసుకెళ్తున్నాం

**సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు**

**ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ**

2లో

## ఐఐటీలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డలు




**జెఇఇ మెయిన్ ఫలితాలు విడుదల**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని

మిగతా 2లో..

## ఉక్రెయిన్ ఏదొక రోజు రష్యాలో కలవొచ్చు

**డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు**



**న్యూయార్క్(జనంసాక్షి):**రష్యా– ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి తెలిసిందే.ఈక్రమంలో ఉక్రెయిన్ ఏదొకరోజు రష్యాలో భాగం కావొచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'వారు (రష్యా– ఉక్రెయిన్‌లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు.. చేసుకోకపోవచ్చు. ఉక్రెయిన్‌లు రష్యన్లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్

మిగతా 2లో..

## గాజా వెస్ట్‌బ్యాంక్‌లో విషాదం

**ఇజ్రాయెల్ సేనల కాల్పుల్లో ఇద్దరు మహిళల మృతి**

**ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది నెలల గర్భిణి**

వార్త 2లో

## కుంభమేళాకు వెళ్లి తిరిగొస్తుండగా ఘోరం

గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## గాజా వెస్ట్‌బ్యాంక్‌లో విషాదం

ఐడీఎఫ్ బలగాల కాల్పుల్లో చనిపోవడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఉత్తర గాజాలో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో.. వెస్ట్‌బ్యాంక్‌లో పాలస్తీనా మిలిటెంట్‌లే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం ఆపరేషన్ చేపట్టింది. హమాస్ కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఈ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వెస్ట్‌బ్యాంక్‌లో ఓ ఎనిమిది నెలల గర్భిణి ఐడీఎఫ్ బలగాల కాల్పుల్లో చనిపోవడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఉత్తర వెస్ట్‌బ్యాంక్‌లోని తుల్కరమ్ నగరానికి సమీపంలో నూర్ షామ్స్ శరణార్థి కేంద్రం ఉంది. దీనిపై ఇజ్రాయెల్ సైనిక దళాలు ఇటీవల దాడి చేశాయి. ఈ ఘటనలో సోండొస్ జమాల్ అనే ఎనిమిది నెలల గర్భిణి (23) ప్రాణాలు కోల్పోయింది. కడుపులో ఉన్న శిశువును కాపాడేందుకు వైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ ఘటనలో ఆమె భర్త కూడా తీవ్రంగా గాయపడినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ వెల్లడించింది. దీనిపై పాలస్తీనీయన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. వెస్ట్‌బ్యాంక్‌లోనూ యుద్ధం తరహాలో ఇజ్రాయెల్ సైన్యం వ్యూహాలు అమలు చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఐడీఎఫ్ తీరుపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఇజ్రాయెల్ సైన్యం.. గర్భిణిపై కాల్పుల ఘటనపై నేర విచారణకు ఆదేశించినట్లు ప్రకటించింది. అదే ప్రాంతంలో 21ఏళ్ల యువతి కూడా ఇజ్రాయెల్ సైన్యం చేతిలో ప్రాణాలు కోల్పోయింది. ఆమె ఇంటి ముందు సైన్యం అమర్చిన బాంబు పేలడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే, దీనిపైనా ఇజ్రాయెల్ ఆర్మీ స్పందించింది. ఆ యువతి ఇంట్లో ఓ వాంటెడ్ టెర్రరిస్ట్ ఉన్నాడని, అందుకే తలుపులు పేల్చి వేసినట్లు తెలిపింది. తాము ఎంత వారించినా ఆ యువతి అక్కడ నుంచి కదల్లేదని సైన్యం పేర్కొంది. అయితే, ఆపరేషన్‌లో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఓ ప్రకటనలో తెలిపింది. గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి వేలాది మంది మృత్యువాతపడ్డారు. అటు వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరూసలెంలో 905 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇజ్రాయెల్ సైన్యం దాడుల్లో అనేక మంది మిలిటెంట్లు హతమైనప్పటికీ.. ఇటీవల సామాన్యుల మరణాలు పెరుగుతుండటంపై వెస్ట్‌బ్యాంక్‌వాసుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

## నిరాశ, నిస్పృహలో ఉన్నాం

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ ఏదోక రోజు రష్యాలో కలవొచ్చు

వ్యాఖ్యానించారు. ఈసందర్భంగా ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌తో పాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో కీవ్‌కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వచ్చేవారం మ్యూనిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్- రష్యాల మధ్య యుద్ధం కొనసాగుతుంది. అయినా ఎక్కడా ముగింపుఛాయలు కనిపించడం లేదు. ఈక్రమంలో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలుమార్లు పేర్కొన్నారు. అందులోభాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు శాంతి చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే.. ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు సైతం చేశారు. ఇదిలాఉండగా.. ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి.. 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. ఈ డీల్‌లో భాగంగా కీవ్ అధీనంలోని అరుదైన ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సివస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

## సర్వేలో పాల్గొనని మీరా విమర్శించేది !

బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# వర్గీకరణలో సీఎం కమిట్‌మెంట్ గొప్పది



అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించామని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని, మాదిగ, మాదిగ ఉపకులాలకు మేలు చేసే లక్ష్యం తో ఉన్నామని పేర్కొన్నారు. కేబినెట్ సబ్‌కమిటీ, న్యాయకమిషన్ వేసి అధ్యయనం చేయించామని, వేగంగా నివేదిక తీసుకుని, కేబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెట్టామని తెలిపారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని అన్నారు. కొన్ని లోపాలున్నాయి : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలకు మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. సీఎంతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారని, ఇందులో సీఎం రేవంత్ రెడ్డి భాగస్వామ్యం అయ్యారని మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం జరుగుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపామని అన్నారు. ఎన్నో సందర్భాల్లో రేవంత్ ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారని గుర్తు చేశారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారని, రిజర్వేషన్ శాతం విషయంలో కొన్ని లోపాలున్నాయని తెలిపారు. కులాల చేర్పులు మార్పుల్లో లోటుపాట్లపై వినతి పత్రం అందజేశామని అన్నారు. ఎస్సీ కుల్లాల్లో అత్యధికంగా 62 శాతం జనాభా ఉన్న మాదిగలను రిజర్వేషన్ శాతంలో అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ జనాభాలో రెండో స్థానంలో ఉన్న మాలలను జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ కేటాయించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తరహాలోనే ఏబీసీడీ వర్గీకరణ చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు ఎస్సీ వర్గీకరణను 15 నుంచి 18 శాతం పెంచి వెంటనే అమలు చేయా లని మందకృష్ణ సీఎంను కోరారు. ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోటుపాట్లను రేవంత్ రెడ్డి సరిదిద్దుతారని భావిస్తున్నామని ఆయన అన్నారు."ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా పోరాటం జరుగుతుంది. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఎన్నో సందర్భాల్లో రేవంత్‌రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉన్నారు. షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం లేకుండా ఆమోదించారని తెలిపారు.

## హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సవాల్

విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దాంతో విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలంటే.. ముందు తాము విచారణ చేపడతామని జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ క్రమంలో తదుపరి విచారణ ఏప్రిల్ 4వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆర్టికల్ 371(డి) అనుసరించి.. ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలంటూ దాదాపు 100 మంది జూనియర్ వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ చట్టం ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా వర్తిస్తుందని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఇక విభజన అనంతరం ఆర్టికల్ 371(డి) పదేళ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్న నిబంధన ఉందన్న తెలంగాణ వాదనను తెలంగాణ హైకోర్టు ఈ సందర్భంగా పరిగణలోకి తీసుకోలేదు. అదీకాక 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానికత కోటా వర్తిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. తెలంగాణ రీజియన్‌లో మాత్రమే చదివిన వారికి ఈ స్థానికత వర్తిస్తుందని తెలంగాణ ప్రభుత్వం సైతం వాదించింది. ఇక ఆర్టికల్ 371(డి) ప్రకారం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలో సైతం ఎంబిబిఎస్ చదివిన వారు కూడా తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా కింద అర్హులేనంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి వర్తిస్తున్నందు వల్ల అందులో సవరణలు చేసేంత వరకూ ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని స్థానిక హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో పీజీ మెడికల్ సీట్లలో సుమారు 200 మంది విద్యార్థులకు అడ్మిషన్లు లభించనున్నాయి. దీంతో హైకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వం.. సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇక పీజీ మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదంటూ జస్టిస్ సుధాంశు దులియా నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునూ తెలంగాణకు వర్తింప జేయకూడదని రేవంత్ రెడ్డి సర్కార్‌ను కోరింది. పీజీ మెడికల్ సీట్లలో స్థానికత చెల్లదంటూ త్రిసభ్య దర్మాసనం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తాము దాఖలు చేసిన పిటిషన్‌ను సైతం విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసే ముందు తాము విచారణ చేపడతామంటూ 4వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

శిలాజేతర ఇంధన వినియోగంలో

## దూసుకెళ్తున్నాం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షి కోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు.

## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో ఊపందుకుంటున్నాయన్నారు

## పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఇంకా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము. ఇన్ని భాషలతో కాకుండా.. మీకు కేవలం సంస్కృతంతోనే ఎందుకు సమస్య వచ్చింది? అని స్పీకర్ మారన్ని ప్రశ్నించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం

గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ పేర్కొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాజయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ జనాభా తగ్గింది

డిప్యూటీ సీఎం సహా ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వరదల సమయంలో వారితో పైసా ఉపయోగం లేదు. కేసీఆర్ సీఎంగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామన్న భావనతో ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఉన్నారు. రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి. ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా.. విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై రేవంత్‌రెడ్డితో పోరాడాం. భవిష్యత్తులో కూడా కొట్లాడతాం. త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తా"అని కేటీఆర్ తెలిపారు.

## ఐఐటీలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డలు

బ్రత ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## ఫలితాల తర్వాత ఈవీఎంలోని సమాచారాన్ని తొలగించొద్దు

**ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు**

**ఢిల్లీ(జనంసాక్షి):**ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు పాటిస్తున్నారంటూ సుప్రీంకోర్టు మంగళవారం ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత కూడా ఈవీఎంలలో డేటాను తొలగించరాదంటూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంలో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ దాఖలు చేసింది. "ఈవీఎంలలో డేటాను తొల గించకూడదు. కొత్తగా జోడించకూడదు. వాటిని పరిశీలించాల్సి ఉంది" అని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. అలాగే ఎన్నికల తర్వాత ఈవీఎంల నుంచి డేటాను తొలగించడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరిస్తారో వెల్లడిస్తూ.. 15 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఇదిలా ఉంటే.. ఈవీఎం-వీవీప్యాట్ క్రాస్ వెరిఫికేషన్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను గతంలో సుప్రీం తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సర్వోన్నత న్యాయ స్థానం కొట్టివేసింది. ఈవీఎంలో సింబల్ లోడింగ్ ప్రక్రి య పూర్తయిన తర్వాత ఆ యూనిట్‌ను సీల్ చేయాలని ఆదేశించింది. దాన్ని కనీసం 45 రోజుల పాటు భద్రపర్చాలని సూచించింది. ఫలితాల ప్రకటన తర్వాత అభ్యర్థులు ఏడు రోజుల్లోగా తమ అభ్యంతరాలను తెలి యజేయాలని పేర్కొంది.

# ఏఐతో ఉద్యోగాలు పోవు




ఆవిష్కరణలు ప్రోత్సహించాలి. వాటిని ప్రపంచ ప్రయోజనాల కోసం అమలు చేయాలి" అని హితవు పలికా రు. సాంకేతికతను అందరికీ అందుబాటులో ఉంచేలా, ప్రజలు కేంద్రంగా అప్లికేషన్లు రూపొందించాలని పిలుపునిచ్చారు. అలాగే సైబర్ సెక్యూరిటీ, డీప్‌ఫేక్స్, తప్పుడు సమా చారం గురిం చిన ఆందోళనలను పరిష్కరించాల న్నారు."ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాలను మెరుగుపర్చడం ద్వారా కోట్లమంది జీవితాలను మార్చడంలో ఏఐ సహాయపడుతుంది. ఇదంతా జరగాలంటే.. వనరులు, ప్రతిభ ఉన్న సమాజం కలిసి పనిచేయాలి. పారదర్శకతను పెంపొందించే ఓపెన్ సోర్స్ సిస్టమ్‌లను అభివృద్ధి చేయాలి. పక్షపాతం లేకుండా నాణ్యమైన డేటా సెట్టింగ్ ఉండాలి" అని అన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలకు ఎలాంటి ఆంక్షలు లేని ఏఐ అందుబాటులో ఉండాలని సూచించారు. ఇదిలాఉండగా.. ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించడం ఇది ఆరోసారి. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి అమెరికాకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి భేటీ కానున్న ప్రధాని మోదీ.. ఈసందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## నిండిపోయిన రైళ్లు

**ప్రయాగరాజ్(జనంసాక్షి):** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. అక్కడ జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. దీంతో రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు కిక్కిరిసిపోతున్నాయి. భక్తులతో ఆయా మార్గాల్లో నడుస్తున్న రైళ్లన్నీ రద్దీగా మారాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. మధుబని రైల్వే స్టేషన్‌లో రైలుపై ప్రయాణికులు దాడి చేశారు. స్వతంత్ర సేనానీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు బీహార్‌లోని జైనగర్ నుంచి ప్రయాగ్‌రాజ్ మీదుగా న్యూ ఢిల్లీకి వెళ్తోంది. ఈ క్రమంలో మధుబని రైల్వే స్టేషన్‌లో కుంభమేళా భక్తులు రైలు ఎక్కేందుకు ప్లాట్‌ఫామ్‌పై భారీ సంఖ్యలో చేరుకున్నారు. అయితే, అప్పటికే రైలు పూర్తిగా నిండిపోయింది. కాలుతీసి కాలుపెట్టేకి లేకుండా యాత్రికులతో కిక్కిరిపోయింది. రద్దీ కారణంగా మధుబని రైల్వే స్టేషన్‌లో రైలు డోర్లను అధికారులు తెరవలేదు. దీంతో ఆగ్రహించిన యాత్రికులు రైలుపై రాళ్లతో దాడి చేశారు ఏసీ కోచ్ కిటికీ అద్దాలు పగలగొట్టి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ప్రయాణికుల చర్యతో రైల్వే స్టేషన్‌లో భయాందోళన వాతావరణం నెలకొంది. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పూర్-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. 'రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి' అని సీఎం ఆదేశాలు ఇచ్చారు.

**మాఘపౌర్ణమితో కుంభమేళాకు పెరగనున్న రద్దీ**

మాఘ పూర్ణిమ.. కారణంగా కుంభమేళాకు మరింతగా భక్తులు పోటెత్తనున్నారు. ఇప్పటికే రోజుకు కోటిన్నర వరకు పుణ్యస్నానాలకు వస్తున్నారని అంచనా. ఈ నెల 12న మాఘపూర్ణిమ కారణంగా మరింత రద్దీ పెరగనుంది. ఇప్పటికే వందల కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హిందూ పురాణాల ప్రకారం ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున భగవంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల ఆర్థిక బాధలు తొలగి అష్టైశ్వర్యాల సిద్ధి కలుగుతుందని చెప్తారు. పౌర్ణమి నాడు బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం అర్పించడం అవసరమని అంటున్నారు. దీంతో త్రివేణి సంగమానికి భక్తులు పోటెత్తనున్నారు.

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలంటూ..

**హైకోర్టులో పిటిషన్**

**పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం**

**17కు విచారణ వాయిదా వేసిన ధర్మాసనం**

**హైదరాబాద్(జనంసాక్షి):**మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది.

## పాక్ సరిహద్దులో పేలుడు కలకలం ఇద్దరు జవాన్ల మృతి

**మరో సైనికుడికి తీవ్రగాయాలు**

**జనంసాక్షి:**జమ్మూకశ్మీర్‌లో బాంబు పేలుడు కలకలం రేపింది. ఈ ఘటనలో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అఖ్నూర్ సెక్టార్‌లోని ఎల్‌వోసీ సమీపంలో ఈ పేలుడు ఘటన చోటు చేసుకొంది. గస్తీ కాస్తున్న జవాన్లలో ఇద్దరు మృతి చెందారు. తొలుత ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. విధినిర్వహణలో అమరులైన సైనికులకు నివాళులర్పించారు. ఈ ఘటనపై సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. నిన్న రాజౌరీ జిల్లాలోని ఎల్‌వోసీ వెంబడి కాల్పులు జరగ్గా.. ఒక సైనికుడు తీవ్రంగా గాయపడ్డారు. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అంతకుముందు, సరిహద్దు వెంబడి ఉన్న అటవీ ప్రాంతంలో కాల్పులు జరిగాయి. ఎల్‌వోసీని దాటేందుకు ఉగ్రవాదులు యత్నించినట్టు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

బుధవారం
12 ఫిబ్రవరి 2025
జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY


# స్థానిక ఎన్నికలకు అన్నీ అవరోధాలే!

- బీసీ రిజర్వేషన్లతో పాలకులు పరేషన్
- వార్షిక పరీక్షలతో ఎన్నికల వాయిదా తప్పదా!



**వనపర్తి,ఫిబ్రవరి11(జనంసాక్షి):** అలవికాని హామీల వల్ల తెలంగాణ రాష్ట్ర పాలకులకు కంటి మీద కునుకు రావడం లేదు. తొలి గండం దాటితే దొంబై ఏళ్ళ ఆయుష్షు అనుకొని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సర్కార్ సతమతం అవుతున్నదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులున్న నేపథ్యంలో ఆరు గ్యారెంటీల్లో భాగమైన సంక్షేమ పథకాలను అరకొరగా అమలు చేస్తున్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను చే సమస్య గుదిబండలా చుట్టుకుంది.

**పంచాయతీ పోరు పరీక్షల తర్వాతే?**

ఇంటర్మీడియెట్ బోర్డు పరీక్షలు మరో 25 రోజుల్లో మొదలు కానున్న నేపథ్యంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న అంశంపై రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చ కొనసాగుతోంది. మార్చి 5న మొదలయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలకు ముందు పెడతారా? మార్చి 21న మొదలై ఏప్రిల్ 4 వరకు సాగే పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాక చేపడతారా? అనేది తేలాల్సి ఉంది. రిజర్వేషన్ల ఖరారు కోసం ఉద్దేశించిన ప్రత్యేక కమిషన్ సోమవారమే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా పంచాయతీరాజ్ సంస్థలైన గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పరిస్థితులు, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ కసరత్తు పూర్తి చేయడానికే పంచాయతీరాజ్ శాఖకు కనీసం పది రోజుల సమయం పడుతుందని అంచనా. అన్నీ సిద్ధం చేసుకొనే సరికి ఇంటర్ పరీక్షలు వస్తాయి. వెనువెంటనే పదో తరగతి పరీక్షలు. ఇప్పటికే ఎన్నికల విధులకు జూనియర్ లెక్చరర్లను, ఉపాధ్యాయులను వినియోగించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు ఇంటర్ పరీక్షల ప్రారంభానికి ముందు గానీ, పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాక గానీ చేపట్టాల్సి ఉంటుంది. 25 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయడం సాధ్యమవుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుగానే ఏర్పాట్లు చేసేసింది. 3 విడతల్లో నిర్వహించాలని ఈసీ యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే బ్యాలెట్ బాక్సుల సేకరణ, బూత్‌ల గుర్తింపు పూర్తి చేశారు .ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ కొనసాగుతున్నది.

**గతంలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు**

2019లో పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించారు. నోటిఫికేషన్‌కు ఎన్నికల నిర్వహణకు మధ్య రెండు వారాల వ్యవధి ఇచ్చారు. ఒక్కో దశ ఎన్నికకు మధ్య 5 రోజుల విరామం ఇచ్చారు. జిల్లాల వారీగా ఎక్కడి బ్యాలెట్ బాక్సులను అక్కడే ఉపయోగించారు. మూడు దశల్లో పోలింగ్ అయ్యాక ఒకేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కలిపి 2 విడతల్లో నిర్వహించారు. అయితే, ఈ సారి ప్రభుత్వం నుంచి వచ్చే సూచనలను బట్టి, నిర్వహణకు అందుబాటులో ఉన్న కాలాన్ని బట్టి కొన్ని మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉంది. అంటే, పరీక్షలకు ముందు స్వల్ప వ్యవధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటే దాన్ని రెండు విడతలకు కుదించే అవకాశం ఉంది. లేదా రెండు విడతల్లో నిర్వహించే ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికలను ఇంటర్ పరీక్షలకు ముందే నిర్వహించి పంచాయతీ ఎన్నికలను పరీక్షల సీజన్ ముగిసేదాకా వాయిదా వేసే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికలను ఏప్రిల్లో, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలను మరి కొన్ని నెలల తర్వాత నిర్వహించే అవకాశం ఎక్కువగా ఉందని అంటున్నారు.

**స్థానిక పోరుకు ఎన్నికల సంఘం సంసిద్ధం**

పంచాయతీ ఎన్నికలకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది వివరాల సేకరణ, ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకం, పోలింగ్ స్టేషన్ల పరిధిలో పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి నియామకం పూర్తయింది. రెండు రోజుల్లో శిక్షణ పూర్తవుతుంది. బ్యాలెట్ బాక్స్‌లతో మూడు దశల్లో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ప్రణాళికలు రూపొందించుకుంది. పక్క రాష్ట్రాల నుంచి కూడా బ్యాలెట్ బ్యాక్సులు తెప్పించారు. పంచాయతీ ఎన్నికలతో సంబంధం లేకుండా ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడుతల్లో, జెడ్పీటీసీ ఎన్నికలు ఒకే విడతలో విడివిడిగా చేపట్టే అవకాశం ఉందని సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ఒక అధికారి పర్యవేక్షణలో జరిగితే, పోలింగ్ మరో అధికారి పర్యవేక్షణలో జరుగుతుంది. వీరిద్దరే కాకుండా పోలింగ్ సిబ్బంది కూడా ఉంటారు. ప్రతీ 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారు. ఓటర్ల సంఖ్య 650 దాటితే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. ఈ కసరత్తు ఇప్పటికే పూర్తయింది.

## అర్చకులపై దాడి హేయమైన చర్య

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- ఐటి మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మొయినాబాద్ ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడికి పాల్పడడం హేయమైన చర్యయని నిందితులను కఠినంగా శిక్షించాలని ఐటి మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతరావు పూజారి రంగరాజన్ ను పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యక్ర మంలో నాయకులు, అభిమానులు ఉన్నారు.

## చికెన్ సెంటర్ నిర్వహాకుడికి రూ.30 వేలు పెనాల్టీ విధింపు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :** అపరిశుభ్ర పరిస్థితుల్లో చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న యజమానికి రూ.30 వేలు పెనాల్టీ విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సి ఏం హెచ్ ఓ మాట్లాడుతూ నగర పరిధిలోని 31 వ డివిజన్ న్యూ శాయంపేట ప్రాంతంలో చికెన్ షాపు నిర్వహిస్తున్న వినాయక చికెన్ సప్లయర్స్ యాజమాన్యం సరియైన హైజీన్ పద్ధతులు పాటించకుండా దుకాన ఆవరణ అపరిశుభ్రం గా ఉంచడం తో పాటు చికెన్ వ్యర్థాలు నేరుగా డ్రైన్ లోకి వదులుతున్నట్లు గుర్తించిన నేపథ్యం లో కమిషనర్ ఆదేశాలమేరకు పెనాల్టీ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు

## మహా శివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** మహా శివరాత్రి పండగ పర్వదినం నేపథ్యంలో అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు మహా శివరాత్రి పర్వదినం జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ మంగళవారం సచివాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఈవోలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వర స్వామి, ఏడుపాయల వన దుర్గ భవానీ అమ్మవారు, రామప్ప, మేళ్ళచెరువు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం, చాయా సోమేశ్వర ఆలయం పానగళ్ళు, సోమేశ్వర దేవస్థానం పాలకుర్తి, వెయ్యి స్థంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశిబుగ్గ ఆలయం, భద్రకాళి, తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై మంత్రి సురేఖ అధికారులను సేకరించారు. గతేడాది శివరాత్రి ఉత్సవాల నిర్వహణా అనుభవాల ఆధారంగా ఈ సంవత్సరం భక్తులకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు.

## చిల్కూర్ ప్రధాన అర్చకుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులను కఠినంగా శిక్షించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** చిల్కూర్ బాలాజీ టెంపుల్‌లో ప్రధాన అర్చకుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. మంగళవారం అర్చకుడిని కలిసారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ గారు ఎంతో కృషి చేశారు. రంగరాజన్ లౌకికవాది, ప్రజాస్వామ్యవాది పరమత సహనం కలిగిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. ముఖ్యంగా రంగరాజన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగరాజన్ గారిని పరామర్శించి మద్దతు తెలియజేసిన వారిలో లిలిసిపిఎం రాష్ట్ర నాయకులు డిజి నరసింహారావు, హిమబిందు, శ్రీరామ్ నాయక్, ఆశయ్య, కోట రమేష్, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్, జగదీష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, సిపిఎం చేవెళ్ల, మొయినాబాద్ నాయకులు పాల్గొన్నారు.

## 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర

- 65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందుకోనున్నాడు. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

## మాస్టర్‌ప్లాన్‌ను రైతులకనుగుణంగా మార్చాలి

- మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి11 (జనంసాక్షి) :** హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను పునఃసమీక్షించి రైతులకు అనుగుణంగా జోన్లను నిర్ణయించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. 11 సంవత్సరాలుగా జోన్ మార్పులకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లోని 70 మండలాలు, 24 మున్సిపాలిటీలు, 8 మున్సిపల్ కార్పొరేషన్లు, దాదాపు 7 వందల గ్రామాలున్నాయన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భూములను పలు రకాలైన జోన్లుగా విభజించారన్నారు. దీని కారణంగా రైతులు తమ భూముల్లో సొంత ఇళ్లు కూడా నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ గ్రోత్ కారిడార్‌లో భూమి ఉన్నా కుటుంబం గడవని దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతులకు తమ భూమి తమకు ఉపయోగపడే విధంగా మార్పులు చేయాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఈ ప్లాన్ తక్షణమే మార్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శిం దుండిగల్ విఘ్నే శ్వర్, మండల మాజీ అధ్యక్షుడు గోనే మల్లారెడ్డిలు ఉన్నారు.





### కుంభమేళాకు దక్షిణ మధ్యరైల్వే పరిధిలో

## 140 ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



- మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**చిట్యాల/ మొగుళ్లపల్లి ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల హాజరు నమోదు పట్టిక, ల్యాబ్, ఫార్మాసి, వార్డులను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో ఉపయోగించే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, డైనింగ్ హాల్, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్నం భోజనంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతి రోజు భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత డైట్ మెనూ కచ్చితంగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతి రోజు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు భోజనాన్ని ప్రత్యేక అధికారి, వార్డెన్ తనిఖీ చేయాలని ఆదేశించారు. నాణ్యమైన కూరగాయులు, మాంసం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహసీల్దార్ సునీత, ప్రత్యేక అధికారి శారద, ఏటీపీ లు ప్రభాకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాయమాటలతో బట్టలు కొనిస్తానని మోసం

- చిన్నారి కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** బట్టలు కొనిస్తామని నమ్మించి ఓ తల్లి నుండి మూడు నెలల చిన్నారిని దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన హైదరాబాద్ కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుల ఫిర్యాదుతో కాచిగూడ పోలీసులు గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఈ ఘటనపై ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య చెప్పిన వివరాల ప్రకారం.. గౌలిగూడా ప్రాంతానికి చెందిన బోగ నర్సింగ్ రాజ్ పంజాగుట్ట లోని ఓ ప్రేవేట్ హాస్పిటల్ లో టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. అతనికి కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి రాఘవేంద్ర , ఉమావతి అనే మహిళతో పరిచయం ఉంది. ఉమావతి పని చేస్తున్న బట్టల షాపులో పని చేస్తున్న సంధ్యారాణి అనే మహిళకు పిల్లలు లేకపోవడంతో, తాను పెంచుకోడానికి పిల్లలు కావాలని ఉమావతిని కోరింది. ఉమావతి ఈ విషయాన్ని నర్సింగ్ రాజ్, రాఘవేంద్ర లకు తెలిపింది. వారు తమకు తెలిసిన వాళ్ళ పిల్లలను దత్తతకు ఇస్తారని, వారికి లక్షన్నర డబ్బులు ఇవ్వాలని సంధ్యారాణికి తెలిపారు. దానికి అంగీకరించిన సంధ్యారాణి తొలివిడతగా లక్ష రూపాయలు చెల్లించింది. డబ్బులు చెల్లించి ఆరు నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో సంధ్యారాణి వారిపై ఒత్తిడి చేసింది. దీనితో ఎవరినైనా కిడ్నప్ చేసి , ఆమెకు చిన్నారిని అందించాలని ఎ÷-లాన్ వేశారు. చాదర్ ఘాట్ చౌరస్తా లో మూడు నెలల మగ శిశువు తో భిక్షాటన చేసున్న వరలక్ష్మి అనే మహిళ ను నర్సింగ్ రాజ్ కొత్త బట్టలు ఇప్పిస్తానని మాటల్లో పెట్టాడు. తన వెంట కాచిగూడ డీ-మార్ట్ కు తీసుకెళ్లాడు. వరలక్ష్మి బట్టలు చూస్తుండగా చిన్నారిని నర్సింగ్ రాజ్ అక్కడి నుండి తీసుకొని పరారయ్యాడు. దీనితో తల్లి వరలక్ష్మి కాచిగూడ పోలీసులకు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించారు. నర్సింగ్ రాజ్ చిన్నారిని ఆటో లో కార్వాన్ కు తీసుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకుని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్రలను అదుపులోకి తీసుకన్నారు. చిన్నారిని తల్లి చెంతకు చేర్చారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని, ఉమావతి పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు.

# మెరుగైన జీవనానికి మెరుగైన ఉత్పాదకత



1958లో స్థాపించబడిన జాతీయ ఉత్పాదకత మండలి స్థాపన వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం దేశ ఆర్థికవృద్ధి, స్థిరత్వాన్ని సాధించడంలో ఉత్పాదకత ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ప్రతీ యేడాది ఫిబ్రవరి 12 న జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని భారత వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి సంస్థ అయిన జాతీయ ఉత్పాదకత మండలి ప్రవేశపెట్టింది. ఈ సంస్థ పరిశ్రమలు, వ్యవసాయం, సేవలలో ఉత్పాదకత అవగాహన, ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆవిష్కరణ, సామర్థ్యం, సాంకేతికత ద్వారా ఉత్పాదకతను పెంచడంపై చర్చలలో వ్యక్తులు, సంస్థలను పాల్గొనేలా చేయడానికి జాతీయ ఉత్పాదకత దినోత్సవాన్ని ప్రారంభించారు. 'ఆలోచనల నుండి ప్రభావం వరకు: పోటీ స్టార్టప్‌ల కోసం మేధో సంపత్తిని రక్షించడం ' అనే ఇతివృత్తాన్ని ఈ సంవత్సరం తీసుకున్నారు. ఈ థీమ్ మేధో సంపత్తిని రక్షించాల్సిన అవసరాన్ని హైలైట్ చేయడమే గాక స్టార్టప్‌లు తమ వినూత్న ఆలోచనలను కార్యాచరణ ప్రభావంగా మార్చుకోవడానికి ప్రోత్సహిస్తుంది. ఇంకా వారి సృజనాత్మక ఆలోచనలు ప్రభావవంతమైన వ్యాపార పరిష్కారాలు దీర్ఘకాలిక విజయానికి దారితీస్తాయని నిర్ధారిస్తుంది. నూతన ఆవిష్కరణలకు మేధో సంపత్తి కీలకం. ఇది వ్యక్తిగత, జాతీయ పురోగతిని నడిపిస్తుంది. వ్యక్తిగత, వృత్తిపరమైన జాతీయ అభివృద్ధిలో ఉత్పాదకత ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ ఈ కార్యక్రమం వ్యక్తులు, సంస్థలు వారి పనితీరును ఆప్టిమైజ్ చేయడానికి, అధిక సామర్థ్యం మరియు వృద్ధిని సాధించడానికి కృషి చేయడానికి ప్రోత్సహిస్తుంది.

ఉత్పాదకత అనేది సాంకేతిక పురోగతులు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమర్థవంతమైన నిర్వహణ పద్ధతులు, నాణ్యమైన ముడి పదార్థాల లభ్యత, కార్మిక సామర్థ్యం, పెట్టుబడి సామర్థ్యం , సాంకేతిక ప్రగతిలపై ఆధారపడి ఉంటుంది. కార్మిక సామర్థ్యం అనేది ఒక కార్మికుడు నిర్దిష్ట సమయంలో ఎంత ఉత్పత్తిని సాధించాడో దీని ద్వారా కొలుస్తారు. ఉదాహరణకు ఒక రైతు ఒక ఎకరా నుండి 35 బస్తాలకు బదులుగా 40 బస్తాల ధాన్యం పండించినట్లయితే, అతని ఉత్పాదకత 14% పెరిగిందని అర్థం. పెట్టుబడి సామర్థ్యం అనేది ఉత్పత్తికి అవసరమైన ఖర్చు, అందుబాటులో ఉన్న వనరుల మధ్య సమతుల్యతను సూచిస్తుంది. సాంకేతిక ప్రగతి అనేది డిజిటలైజేషన్, కృత్రిమమేధ, మెరుగైన వ్యవసాయ పద్ధతులు వంటి సాంకేతిక ఆవిష్కరణలు ఉత్పాదకతను గణనీయంగా పెంచుతాయి. ఇక వ్యవసాయానికి వస్తే మన దేశంలో 50% మందికి పైగా జనాభాకి వ్యవసాయమే జీవనాధారం. మెరుగైన విత్తనాలు, నీటిపారుదల సౌకర్యాలు, డ్రిప్ సాగు, డిజిటల్ సాంకేతికత, ప్రభుత్వ విధానాలు ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పారిశ్రామిక రంగాన్ని తీసుకుంటే పరిశ్రమలలో కార్మికుల శ్రమ సామర్థ్యం, యంత్రాల ఉపయోగం ఉత్పాదకతను నిర్ణయిస్తాయి.

### ఉత్పాదకత అంటే ?

ఉత్పాదకత అనేది మానవ, భౌతిక వనరులు రెండింటినీ కలిగి ఉన్న సామర్థ్యానికి కొలమానం. ఉత్పాదకత అనేది ఇన్పుట్ (సాధనాలు), అవుట్పుట్ (ఫలితాలు) మధ్య సామర్థ్య సూచిక. ఇది వ్యక్తులు, సంస్థలు దేశంలో లభ్యం అవుతున్న వనరులతో ఎంత ప్రభావవంతంగా ఉత్పత్తులు, సేవలను సాధించగలవు అనే దాన్ని కొలుస్తుంది. మన ఆర్థిక వ్యవస్థలో ఇది ముఖ్యంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సేవా రంగాల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఉపయోగిస్తారు.

### ఉత్పాదకత పెరుగుదల ప్రయోజనాలు:

ఆర్థిక వృద్ధిలో ఉత్పాదకత కీలకమైన అంశం. ఇది వేతన వృద్ధికి తొట్పడుతుంది. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ప్రజల ఉన్నత జీవన ప్రమాణాలను సాధించడంలో ఇది ఒక కీలకమైన అంశం. ఒక దేశ ఉత్పాదకత పెరుగుదల జాతీయ ఆదాయం పెరుగుదలకు ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటుంది. ఎంటర్‌ప్రైజ్ స్థాయిలో ఉత్పాదకతను పెంచడం ముఖ్యం ఎందుకంటే అధిక వేతనాలు, వాటాదారులకు రాబడి లేదా పెట్టుబడికి నిధులు కంపెనీలు తమ పరిశ్రమలో పోటీతత్వాన్ని కొనసాగించడంలో సహాయపడతాయి.

**(ఫిబ్రవరి 12 జాతీయ ఉత్పాదకత దినోత్సవం సందర్భంగా...)**



- కింజరాపు అమరావతి
82472 86357

# ట్రంప్-మోడీజీ భేటీ.. భరోసా దక్కేనా?

**మన ప్రధాని మోడీజీ! అమెరికా పర్యటనపై ఆశలు, భరోసా తో లక్షల మన భారతీయుల కుటుంబాలు ఉన్నాయి.అమెరికా లో చదువులు ఉద్యోగాల కోసం వెళ్లి సదరు నిర్ణీత విజా టైం లోపు తిరిగి రావాల్సిన వారు మన దేశంలో ఉద్యోగాలు లభిస్తాయి, అనే నమ్మకం లేక అక్కడ అక్రమంగా ఉంటున్న వారి సంఖ్య 7.5 లక్షల ఉందని అమెరికా చెబుతున్నది. అలాంటి వారిని వెతికి పట్టి మరీ ఎంతో అవమాన కరంగా కాళ్ళకు, చేతులకు, నడుముకు బేడీలు, గొలుసులు వేసి ఇండియాకు వారి సైనిక విమానాల్లో తరలిస్తున్న తీరు చాలా దుఃఖ దాయకంగా, ఒక స్నేహ పూరిత దేశంతో అతి అతి క్రూర వ్యవహారం అనక తప్పదు.**



అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ కు ఓట్లు వేయాలని పరోక్ష, ప్రత్యక్షముగా గతంలో ఒక సారి అమెరికా లో అబ్కి బార్ ట్రంప్ సర్కార్ అని భారత ప్రవాసీల సమావేశాల్లో మన ప్రధాని మోడీ అయన ప్రెజెన్స్ లో చెట్టాపట్టాల్ వేసుకుని పేర్కొన్న విషయాన్ని ఎవరు మర్చి పోగలరు. ఒక రకంగా 2020అమెరికా ఎన్నికల్లో ట్రంప్ తరపున మన ప్రధాని మోడీ ప్రచారం చేసినట్లే అని పేర్కొనవచ్చు! అప్పుడు ట్రంప్ ఓడిపోయారు అనుకోండి! మొన్న ట్రంప్ గెలిచిన తర్వాత ప్రమాణ స్వీకారానికి విదేశాంగ మంత్రి వెళ్లారు. పీఎం నరేంద్ర మోడి కి ఆహ్వానం లేని కారణంగా అయన వెళ్ళలేదు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో, ఉన్న మొత్తానికి అమెరికా కు కూడా వెళ్ళి ఈనెల 13 న పీఎం మోడీ అమెరికా లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం కానున్నారు. 14 న కూడా పీఎం అక్కడే ఉంటారు. దిగుమతి పన్నుల భారీ పెంపులు, అమెరికా లో భారీ ఉత్పత్తు ల కేంద్రం అభివృద్ధి చేయడం, అక్రమంగా ఉంటున్న భారతీయుల తోపాటు ఇతర దేశాల వారిని అమెరికా లోకి చొరబడకుండా బోర్డర్ లలో సైన్యం తో కట్టుదిట్టం చేయడం, మరోవైపు గత దశాబ్దాలు గా అమెరికాలో పుట్టిన ఇతర, ఇండియా సహా పుట్టిన పిల్లలకు అక్కడి పౌరసత్వం లభించే హక్కును రద్దు చేయడం ఇలా ఎన్నో ట్రంప్ నిర్ణయాలు భారత్ కు కూడా నష్టం కలిగిస్తున్నాయి. వీటి అన్నింటి మీద ట్రంప్ తో మన పీఎం భేటీలో మాట్లాడే అవకాశం ఉంది అనుకుంటున్నారు. మరీ ముఖ్యంగా అక్కడ చదువుకుంటున్న వారి కాస్తో, కూస్తో ఆర్థిక వెసలుబాటు కోసం పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్న వారు ఇప్పుడు ఆ ఉద్యోగాలు మానేశారు. భయం భయంగా ఉన్నారు. ఆగమాగం, ఆగం అవుతున్నారు. అమెరికాలో అక్కడ గ్రీన్ కార్డు పొంది స్థిర నివాసం ఏర్పరచుకున్నవారు మినహా, అక్కడ లీగల్గా పలు లీగల్ విజాల మీద వెళ్లి ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా కొంత టెన్షన్ లోనే ఉన్నారు. ట్రంప్ ఎప్పుడు ఏమి, ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు, తెలియని పరిస్తితి ఉంది. ఒకవైపు బ్రిక్స్ దేశాల పై ట్రంప్ వైఖరి నెగెటివ్ గా ఉంది. బ్రిక్స్ లో ఇండియా కూడా ఉంది. డాలర్ ను పోల్చితే మన రూపాయి 87కు పతనం అయిన పరిస్థితి ఉన్నది. దేశీయ ఆర్థిక పరిస్థితి, అప్పుల, ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరిగి పోయాయి. దేశంలో ఉద్యోగాల కల్పన లేనేలేదు. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ అటు షేర్మార్కెట్ లో పెరిగింది.

### షేర్స్‌లో భారీగా మునిగిన మధ్యతరగతి కుటుంబాలు

షేర్స్‌లో ఇన్వెస్ట్ చేసిన కోట్ల మంది మధ్యతరగతి కుటుంబం వాళ్ళు మునిగి పోయారు. జీతాలు పెరుగక కొనుగోలు శక్తి తగ్గిపోయింది. బతుకడం కోసం అప్పులు చేసే వారిలో పది మందిలో 8 మంది ఉన్నారు.ఈ కారణంగా నిరుద్యోగులు దేశంలో ఉపాధి కొరత వల్ల ఆస్తులు అమ్మి, అప్పులు చేసి , భూములు, బంగారం కుదువ బెట్టి అమ్మి తాము వెళ్ళే దారి అక్రమం అని తెలిసి కూడా నెలకు లక్షన్నర, రెండు లక్షలు జీతాలు దొరుకుతాయని, వెళ్లి పోతున్నారు. ఇజ్రాయిల్,రష్యాల కు వెళ్లి సైన్యాల లో చేరి, ప్రాణాలు కోల్పోతున్న వారు ఉన్నారు.

### ఏటా రెండుకోట్ల హామీ నెరవేరి ఉంటే!

ఈ పరిస్థితుల్లో ఈ అంతటి పరిస్థితులకు 2014 లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చారు. ఇలా ఇప్పుడు మూడో సారి పదగొండు ఏండ్లుగా అధికారం లో ఉన్నారు. వారిచ్చిన హామీ ప్రకారం 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, కని ఐదు శాతం ఉద్యోగాలు ఇవ్వలేదు! రాలేదు. పైగా ఉద్యోగాల పరీక్ష పేపర్ల లీకులు! కనీసం లభించిన యావరేజ్ ఉద్యోగం జీతం 20 వేల్ నుంచి 30 వేలు దాటని 80 శాతం మంది, ఇక ఉద్యోగం లేని వారి కూలీ బతుకుల నెల సంపాదన 6 నుంచి 10 వేలు దాటని పరిస్థితి, పోతే గల్ఫ్ లేకుంటే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, లండన్, దక్షణ ఆఫ్రికా ఇదీ టూకీగా మన దేశం లోని నిరుద్యోగుల పరిస్థితి!

### ధైర్యం చెడొద్దు!

అందుకే ఇప్పుడు అమెరికా లో మనోళ్ళకు కష్టం వచ్చింది! ఇది చిన్న కష్టం కాదు ఒకటి, రెండు ఆత్మ హత్య సంఘటను వెలుగు లోకి వచ్చినాయి. ఆత్మ హత్యలు వద్దు, ఏ ధైర్యం తో అటు వెళ్లారో, అదే ధైర్యం తో మన దేశానికి తిరిగి రండి! ఇక్కడ కలిసి కలో, గంజో కలిసి తాగుదాం! దొరికిన పని కలిసి చేసుకుని బతుకుదాం! ఇంకా అక్కడ అవమానాలు, హేళనలు వద్దు!

### అమెరికా నుంచి మోడీజీ మన్ కి బాత్ కోసం ఎదురు తెన్నులు!

మోడీజీ మీరు అమెరికా అధ్యక్షుడితో మన వాళ్లకు భద్రత కోసం, గౌరవం కోసం మాట్లాడండి! గొలుసులు వేసి కాదు గౌరవంగా మేమే వారిని వాపసు తెచ్చుకుంటామని, లేదా గౌరవంగా పామపండని మాట్లాడండి! మీ స్నేహం గౌరవం నిలబెట్టే, స్నేహ ధర్మం గురించి చెప్పి, ఒప్పించండి మోదీజీకి, మీ చర్చల సారాంశం వినడానికి, మీ మన్కి బాత్ వినడాని కోసం అమెరికా లోని భారతీయులు, ఇక్కడ భారత్ లో అక్కడ అమెరికాలో అగమ్య గోచరం లో ఉన్న వారి పరేషాన్ లో ఉన్న కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. మోడీజీ! కాపాడండి ! అంటున్నాయి !



- ఎండి .మునీర్, సీనియర్ జర్నలిస్టు , విశ్లేషకులు ,9951865223

# ఆప్ ఓటమికి కారకులెవరు..?


రాజకీయాలు ఎప్పుడు ఒకేలా ఉండవు. అధికారం ఎప్పుడూ ఒకరి సొంతం కాదు.దానిని రుజువు చేసింది ఢిల్లీ ఎన్నికలు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూస్తే ప్రజల తీర్పు ఎవరు ఊహించని రీతిలో ఇచ్చారు.ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి అనేక కారణాలు వున్నాయి.ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని,మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి, ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి, ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజ్రీవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు.ఢిల్లీ సీఎంగా ఉంటూ జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు.ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు.చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజ్రీవాల్, నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు.తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు.తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది.తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజ్రీవాల్ తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి.ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజ్రీవాల్‌ను ఓడించాలని మోదీ టార్గెట్‌గా పెట్టుకున్నారు.బయటకు చెప్పకపోయినప్పటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టార్గెట్ ఫిక్స్ చేసి మరీ కేజ్రీవాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది.ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పరాజయం వెనుక ఉన్న కారణం గతేడాది ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన సమయంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉండాల్సింది కానీ,జైలు నుంచి విడుదలైన తర్వాత ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం,ఆప్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా చేసింది.బెయిల్ వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయడం కేజ్రీవాల్ చేసిన అతి పెద్ద తప్పు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి మొదటి కారణం గత 10 ఏళ్ల పాటు అధికారంలో వున్నప్పుడు సర్వ సాధారణంగా ప్రభుత్వ వ్యతిరేకతనే.ఇక రెండో కారణం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయినపుడు ఆయన పదవి నుంచి తప్పుకుని ఉండాల్సింది. అయితే బెయిల్ పొందిన తర్వాత రాజీనామా చేయడం, ఎన్నికలకు ముందు ఆతిశీని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం పెద్ద వ్యూహాత్మక తప్పిదమే. అంతేకాకుండా ఇటీవలి కాలంలో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ వైఖరి కూడా మారిందం,దేశంలో ప్రతిపక్ష కూటమిగా ఉన్న ఇండియాపై ఆయన నిర్ణయాలు కూడా ఆప్‌ను కొంత వరకు దెబ్బతీశాయి.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా ఒంటరిగా పోటీ చేయడంతో అది ఆప్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపించింది. కేజ్రీవాల్ పరిపాలనలోని లోపాలను ఢిల్లీ ప్రజలు ఎత్తి చూపినా ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదు.ఢిల్లీలో ఇక ఆప్ తన రాజకీయ ఆధిపత్యాన్ని తిరిగి పొందడం ఇప్పట్లో కష్టమే.ఇక చాలా కష్టపడితే కానీ అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.దీంతో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 12 ఏళ్ల ఆప్ పాలన అనంతరం 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దపై కాషాయ పార్టీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి 48 సీట్లు దక్కగా ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితమై అధికారాన్ని పోగొట్టుకుంది. ఇక ఒక్క స్థానంలో గెలవకుండా వరుసగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయింది.ఓట్ల శాతం గురించి మాట్లాడుకుంటే, బీజేపీకి 45.56 శాతం ఓట్లు రాగా, ఆప్‌కు 43.57 శాతం ఓట్లు వచ్చాయి.ఇక్కడ మూడో అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అయితే ఆ పార్టీ ఓట్ల శాతం 6.34కి పెరిగింది.2020 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ ఎక్కువ ఓట్లు సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 4.63 శాతం ఓట్లు వచ్చాయి.ఈ ఎన్నికల్లో అనేక స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కాంగ్రెస్ ఓట్ల కంటే తక్కువ.2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి పోటీచేశాయి.కానీ దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వేరు వేరుగా పోటీ చేయాలని రెండు పార్టీలు నిర్ణయించుకున్నాయి.ఎన్నికల ప్రచారంలో రెండు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు.ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత, రెండు పార్టీలు కలిసి పోటీచేస్తే, ఓట్లు చీలిపోకుండా ఫలితాలు కొంత భిన్నంగా ఉండేవని విశ్లేషకులు చెబుతున్న మాట.మొత్తం బీజేపీ గెలిచిన 48 సీట్లలో 14 చోట్ల విజేతల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి.దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఈ స్థానం నుంచి పోటీ చేశారు. ఆయన బీజేపీకి చెందిన ప్రవేశ్ సింగ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో ఓడిపోయారు.2013లో దిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్‌ను ఓడించి కేజ్రీవాల్ ఈ స్థానాన్ని గెలుచుకున్నారు.మూడుసార్లు ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా కొనసాగారు.షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ఈ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు.ఆయనకు మొత్తం 4,568 ఓట్లు వచ్చాయి.బీజేపీ ఆధిక్యం కన్నా 479 ఓట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి.ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా పోటీ చేశారు. ఆయన 675 ఓట్ల తేడాతో ఓడిపోయారు. గ్రేటర్ కైలాష్,మాలవీయ నగర్,మది పూర్,ఛతర్ పూర్,బద్లీ,త్రిలోక్‌పురి,కస్తూర్బా నగర్,నాంగ్‌లోయి జాట్,మెహరౌలీ,తిమార్‌పూర్,రాజేందర్ నగర్,సంగం విహార్ ఈ ప్రాంతాల్లో కాంగ్రెస్ మరియు ఆప్ పార్టీలు కలిసి పోటీ చేస్తే ఫలితాలు వారికి అనుకూలంగా వచ్చేవి అని విశ్లేషకులు భావిస్తున్నారు.దేశం అవినీతి కుంభకోణాలతో విసిగిపోయిన సమయంలో అవినీతికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం నుంచి కేజ్రీవాల్ ముందుకొచ్చారు.2023 సెప్టెంబర్‌లో దిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు.అవినీతి కేసులో బెయిల్ పొందిన కొద్ది రోజులకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. దిల్లీ ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై అరవింద్ కేజ్రీవాల్ ఆరు నెలలు జైలులో ఉన్నారు.(తరువాత దానిని రద్దు చేశారు).ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తూ "నేను ప్రజల కోర్టుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాను.నేను నిజాయితీపరుడినో, కాదో ప్రజలు చెబుతారు" అని కేజ్రీవాల్ అని ఎన్నికల్లో పోటి చేసి ఓడిపోయారు. కానీ కేజ్రీవాల్ ప్రయాణం క్రమంగా మారిపోయింది. 40 కోట్ల రూపాయల విలాసవంతమైన షీష్ మహల్ నిర్మాణం సహ అనేక అంశాలు ఆయనపై ఓటర్లలో నిరాశను పెంచాయని చెప్పవచ్చు. ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీ సామాన్య ప్రజల కోసం పనిచేయాలని ఆశించారు. కానీ భారీ వృథా వ్యయం కాస్తా, విరుద్ధంగా మారిపోయింది.లిక్కర్ స్కాం కేసు విషయంలో ఆయన పేరు వెలుగులోకి వచ్చింది. ఈ కేసు ద్వారా ఆయన మాటలతో కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ, చేతల్లో మాత్రం వ్యత్యాసం కనిపించింది. మద్యం బాటిళ్లపై 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' అనే కొత్త విధానం తర్వాత అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం ఢిల్లీని మద్యపాన ప్రియుల నగరంగా మారుస్తోందన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రజల్లో క్రమంగా పార్టీపై నమ్మకం తగ్గిపోయింది.యమునా కాలుష్యం హామీ కూడా దెబ్బతీసిందని చెప్పవచ్చు. యమునా నదిని శుభ్రపరుస్తానని ఆయన పదే పదే హామీ ఇచ్చినప్పటికీ, నది మాత్రం కలుషితంగానే ఉంది. ఆప్ 2015 మ్యానిఫెస్టోలో ఈ నదిని 100% శుభ్రపరుస్తామని హామీ ఇచ్చారు, కానీ అది నెరవేరలేదు.2013లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ఆప్ తొలిసారి ఆవిర్భవించినప్పుడు కీలక వాగ్దానాలను చేసింది. కానీ కొన్ని ఉచితాలు తప్ప మిగతావి అమలు కాలేదు. నీటి కనెక్షన్లు, వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి అనేక ఇతర వాగ్దానాలు నెరవేరలేదు. ఉపాధి బడ్జెట్ 2023 కూడా ఉద్యోగ సృష్టికి సంబంధించిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఆప్ విఫలమైంది.2015 నుంచి 2020 వరకు ఢిల్లీలో ఆప్ గణనీయమైన విజయాలు సాధించినప్పటికీ, దీని మొదటి రెండు పదవీకాలాల సమయంలో ఆరోగ్యం, విద్య వంటి రంగాలలో మాత్రమే పనితీరును కనబరిచారు. ఆ క్రమంలో మెరుగైన గాలి నాణ్యతతో సహా నెరవేరని అనేక వాగ్దానాలు ఢిల్లీ ఓటర్లను ఇబ్బంది పెట్టాయి.దీంతో గత 10 సంవత్సరాల ఆప్ పాలనలో ఓటర్లు అనేక ఆరోపణలను సాకులుగా చూశారు.దీంతో ఈసారి బీజేపీ వాగ్దానాలపై ఓటర్లు మక్కువ చూపించారు. అందుకే బి జె పి ఎక్కువ సీట్లలో విజయం సాధించింది. విజయాలు ఇప్పుడు ఇట్లా ఉన్నా, భవిష్యత్తులో మారే అవకాశాలు కూడా ఉన్నాయి.





- డాక్టర్ మోటె చిరంజీవి
సామాజిక వేత్త, విశ్లేషకులు.
9949194327.

# విద్యార్థుల హృదయాల్లో ప్రేరణకి పునాది 'పదరా పదరా నాని' పాట




"గురువే జ్ఞానస్వరూపుడు, గురువే పరమేశ్వరుడు" అనే సనాతన సూక్తి ఉపాధ్యాయుని గొప్పదనాన్ని సార్థకం చేస్తుంది. ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యాంశాలను నేర్పేవాడు కాదు, జీవిత విద్యను బోధించే పండితుడు. ఈ కథనం, అటువంటి ఒక గురువు తన విద్యార్థుల భయాలు, సందేహాలను సంగీతం మరియు పాట ద్వారా ద్వారా ఆత్మవిశ్వాసంగా మలచిన సృజనాత్మక యాత్రతో పాటను ప్రారంభించారు ప్రముఖ కవి రచయిత ఉపాధ్యాయులు సాదే సురేష్.

పరీక్షల ఫలితాల భయం, సామాజిక ఒత్తిడి, భవిష్యత్తు పట్ల అప నమ్మకం భయము వారిని నిరుత్సాహపరుస్తున్నాయి. "సర్, మేం ఫెయిల్ అయితే?" అనే ప్రశ్నలు, తరగతిలో నిశ్శబ్దంగా కూర్చొయ్యే స్తబ్ధత అతని హృదయాన్ని కదిలించాయి. అప్పుడు, అతను ఒక నిర్ణయం తీసుకున్నాడు: "పుస్తకాలతో పాటు, హృదయాలతో మాట్లాడాలి"పాటతో సంగీత స్వరాలతో విద్యార్థుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఆ ఉపాధ్యాయుడు సంగీతాన్ని ఒక సాధనంగా ఎంచుకున్నాడు. రాత్రంతా కృషి చేసి, ఒక గీతాన్ని రచించాడు. దాని పాదాలు విద్యార్థుల మనస్సుల్లోకి ప్రవేశించేలా సాధారణ పదాలతో భావోద్వేగాలతో నిండి పాటను విద్యార్థుల హృదయాల్లోకి తీసుకెళ్లాడు."తప్పులు చేస్తే ఏమి, నేర్చుకోవడమే జయం.జీవితమంటే రాసిన పాఠం కాదు, నడిచే ప్రయాణం! నీలాకాశం నీవే, ఎగిరి చూపు నీ శక్తి.నిరాశలు కరిగించే తేజస్సు నీలోనే ఉంది!"

ఈ పాటలోని ప్రతి పంక్తి విద్యార్థులను ఉద్దేశించిన సందేశాలతో నిండి ఉంది. పరీక్షల ఫలితాలు కాదు, ప్రయత్నమే ముఖ్యమని, తప్పులను భయపడకుండా వాటి నుండి నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరిలోనూ అనంతమైన సామర్థ్యం దాగిఉందని ఈ పాట వారికి నేర్పింది. మనస్సుల్లో మార్పు, జీవితాల్లో విప్లవం ఆ పాట తరగతిలో ధ్వనించిన రోజు నుంచి విద్యార్థుల్లో కన్పించిన మార్పు అద్భుతమైంది. పిల్లలు తమ భావాలను ధైర్యంగా వ్యక్తపరచడం ప్రారంభించారు. ఒక విద్యార్థిని అన్నది: "ఈ పాటలోని మాటలు నా చెవుల్లో నిత్యం మారుతూ ఉంటాయి. ఇప్పుడు నేను ప్రశ్నలు అడగడానికి భయపడను."మరో విద్యార్థి తన డైరీలో రాసుకున్నాడు."నేను ఆకాశం లాగా విశాలమైనవాడిని. ఇక ఎవరూ నన్ను తక్కువ చేయలేరు."అని.జీవితాన్ని నేర్పే కళ.ఈ ఉపాధ్యాయుని ప్రయత్నం కేవలం ఒక పాటకు మించినది. అది ఒక జీవిత దృక్పథంఅతను నిరూపించినదేమిటంటే, విద్య అంటే పుస్తకాలు ముద్రించే యంత్రాలు కాదు, మనుషులను రూపొందించే శిల్పకళ. అతని పాటలోని మాటలు విద్యార్థులకు విద్యార్థులలో ఆత్మవిశ్వాసానికి ఆయువు పోశాయి. ఈ ఉపాధ్యాయుని కథ మనకు ఒక సందేశాన్నిస్తుంది."బోధన అంటే చదువు చెప్పటమే కాదు, సృజనాత్మకత". సంగీతం, కళలు, సాహిత్యం వంటి మాధ్యమాలు విద్యార్థుల హృదయాలను తాకగలవు. ఒక గీతం ఎలా జీవితాలను మార్చగలదో, ఒక గురువు ఎలా తన విద్యార్థులను జ్ఞానంతోపాటు జీవిత సాఫల్యానికి తయారుచేయగలడో ఇది నిరూపిస్తుంది. "జ్ఞానం యొక్క దీపాలను వెలిగించడమే కాదు, హృదయాల్లో నిప్పులను రగిలించడమే నిజమైన విద్య" అని ఈ ఉపాధ్యాయుడు తన పాట ద్వారా చాటిన సత్యం, ఎల్లప్పుడూ శాశ్వతంగా ఉండేది. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో అటువంటి గురువులే సమాజానికి అమూల్యమైన వారసత్వాన్ని అందిస్తారు.

"పద పద రా నాని" అనే ఈ పాట ఒక ప్రేరణాత్మక సందేశాన్ని మూలంగా కలిగి ఉంది. జీవితంలోని సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం, ఆశ, మరియు నిరంతర పురోగతిని ప్రతిబింబించే ఈ పాటకు సాహిత్యపరమైన లక్షణాలు అనేకం ఉన్నాయి. ప్రకృతి, సామాజిక వ్యాఖ్యానం, మానవ మనస్తత్వం వంటి అంశాలు ఇందులో సునాయాసంగా అల్లికలై ఉన్నాయి.

"ప్రేరణ మరియు పట్టుదల""పదరా పదరా నాని పరేషాను మాని" అనే పాదాలతో దృశ్యాలను చూపిస్తూ, జీవితంలో ముందుకు సాగాలనే సందేశాన్ని బలపరుస్తుంది. ఇది ఒక రణభేరి వలె కదలికకు ప్రేరేపిస్తుంది. "అడుగు కలిపితేనే మైలు దూరం వంగుతుంది" వంటి పంక్తులు చిన్న చిన్న ప్రయత్నాల సామర్థ్యాన్ని నొక్కిచెబుతాయి. చీకటిని చీల్చే కాంతి ("కుమ్మరించిన చీకటికి వెలుతురు సింహనాదం") అనే రూపకం, ఆశ మరియు జ్ఞానం యొక్క విజయాన్ని సూచిస్తుంది. "రాతి కవచము కప్పుకున్న హృదయాలకి స్నేహ హస్తం" అనేది కఠిన హృదయాలను కరిగించే మానవత్వాన్ని ప్రతిబింబిస్తుంది. "దబ్బే ఒక జబ్బు రా" అనే పంక్తి డబ్బు మీద అతిగా ఆధారపడటం వల్ల కలిగే మానసిక/సామాజిక రుగ్మతలను విమర్శిస్తుంది. "సుడిగుండాలు ఎన్ని వచ్చిన ఆపవు బ్రతుకు పోరు" అంటే సామాజిక ఒత్తిళ్లు ఎదురైనా పోరాటం మానకూడదని తెలియజేస్తుంది. చిట్టి చీమ, చెట్టు నీడ, అగ్గి-బొగ్గు వంటి ప్రతీకలు సామాన్య జీవిత సత్యాలను చిత్రిస్తాయి. ఉదాహరణకు, "చిట్టి చీమను చూసినప్పుడు చిగురించద ఆశ" అంటే చిన్నవాటి నుంచే మహత్తు పుడుతుంది.అజ్ఞానం/నిరాశను ఛేదించే శక్తి. జీవితంలోని హెచ్చుతగ్గులను స్నేహంతో ఎదుర్కోవడం. కష్టాలు వచ్చినప్పుడు మనసు గట్టిపడటం. "కుమ్మరించిన చీకటి", "అగ్గి తలిగితేనే బొగ్గు" వంటి పదాలు తెలుగు సాహిత్యంలోని సాంప్రదాయిక ప్రతీకలను ఉపయోగించారు.ఈ పాట నేటి యువతకు ప్రత్యేకంగా సంబంధించింది. మెటీరియలిజం, మానసిక ఒత్తిళ్లు, అనిశ్చితి వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ధైర్యాన్నిచ్చే సందేశాలు ఇందులో ఉన్నాయి.

– "జీవితమే ఓ పోరుబాట" అనే పంక్తి జీవితాన్ని ఒక సాగర్థకమైన యుద్ధంగా చిత్రిస్తుంది. ఇది ప్రతి ఒక్కరి అనుభవానికి అనుగుణంగా ఉంటుంది. "పద పద రా నాని" అనే పాట ఒక సాహసోపేతమైన జీవిత మ్యానిఫెస్టో. ఇది కవి యొక్క గాఢమైన మానవీయ దృక్పథాన్ని మరియు సామాజిక స్పృహను ప్రతిబింబిస్తుంది.ఈ పాట రచయిత సాదే సురేష్ మరియు సంగీతని వినిపించిన కోదాడ కొండలు మాస్టర్, గానామృతాన్ని వినిపించిన మట్టపల్లి గురులింగం ఈ ముగ్గురు కూడా త్రిమూర్తుల్లాగా పాటకు ప్రాణం పోసి నేటి యువతకి భవిష్యత్తుకి బాటలువేశారు.



- పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

# ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి


- రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల నిర్వహణ
- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** రాబోవు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్ లతో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకుఅనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ,గుర్తుల కేటాయింపు,పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు, మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని,ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి, పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తి క్రమబద్ధంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సిగ్ రావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘుపతిపేట దుందుభి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవికి వినతిపత్రం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** కల్వకుర్తి తెల్కపల్లి రోడ్డుమార్గంలో రఘుపతిపేట దగ్గర దుందుభి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం స్టేట్ కోఆర్డినేటర్ మేకల కురుమయ్య లేఖ అందజేయడం జరిగింది. రఘుపతిపేట దగ్గర మరియు సిర్సవాడ గ్రామాల దగ్గర వంతెన నిర్మాణాలు చేపడితే ఇరు ప్రాంతాల ప్రజలకు రవాణా పరంగా, వ్యాపారపరంగా మేలు జరుగుతుందని ఎంపీ మల్లు రవికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. వంతెన నిర్మాణం కోసం ఇచ్చిన వినతిపత్రాన్ని చదివిన ఎంపీ మల్లు రవి సానుకూలంగా స్పందించారని కురుమయ్య పేర్కొన్నారు. ఇచ్చిన వినతిపత్రంతో తెలంగాణ పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కి ఎంపీ మల్లు రవి మరొక లేఖ రాయడం జరిగిందని తెలియజేశారు. ఇవాళ డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్ మెంట్ కార్యదర్శి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎంపీ మల్లు రవి ఇచ్చిన లేఖను అందజేయడం జరిగిందని కురుమయ్య పేర్కొన్నారు.

## చేనేత కార్మికుల అవగాహన సదస్సు



**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాండురంగ స్వామి ఆలయ హాల్ నందు చేనేత,జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ నేతన్న పొదుపు పథకంపై చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రతి నెల 2200 రూ కడితే 52,800 రూ అవుతుందని 2సం తర్వాత 1,56,000 రూపాయలు వస్తాయని వివరించారు.బ్యాంకుల ద్వారా మాట్లాడి మహిళా కార్మికులకు రుణ సహాయం అందేలా చేస్తామన్నారు.ఈ వృత్తిలో 11 రకాల మంది కార్మికులు పని చేస్తే వారంలో ఒక చీర తయారవుతుంది చేనేత మగ్గాలకు జీయో ట్యాగ్ తప్పనిసరి చేయించుకోవాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సంబంధిత శాఖ అధికారులు,సంఘం నాయకులు ప్రత్యేక అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం చేనేత కార్మికులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత,జౌళి శాఖ ఏడివోలు,మాజీ కౌన్సిలర్ మురళి,గోవిందు,ధర్మనాయుడు, గద్వాల చేనేత జరీ చీరలు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్మిక సంఘం అధ్యక్షులు,చేనేత కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఓయూ దూర విద్య ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల




**ఓయూ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ)లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఏటా రెండు దఫాలుగా ప్రవేశాలు నిర్వహిస్తున్నామని మార్చి 31వ తేదీ వరకు ప్రవేశాలు నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 040-27097177, 040-27098350 సంప్రదించాలని సూచించారు.

## మాత శిశు సంరక్షణ కొరకు గృహ సందర్శనలు చేయాలి

- మాతా శిశు మరణాలను నివారించాలి
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ గర్భవతి ప్రసవించిన తర్వాత నిర్దేశిత దినాలలో గృహ సందర్శనలు చేయడం వల్ల మాత శిశు మరణాలను నివారించ గలమని. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఆశ నోడల్ పర్సన్స్ కు సూచించారు. గర్భవతులను నమోదు చేసుకున్న తర్వాత రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారము, గర్భవతులలో కనిపించే ప్రమాదకర లక్షణాలు, ప్రసవ ప్రణాళిక, సాధారణ కాన్పు ప్రయోజనాలు గురించి గర్భవతులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలన్నారు. గర్భవతి ప్రసవించిన తర్వాత 3వ, 7వ, 14వ, 21వ, 28వ, 42వ రోజులలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గృహ సందర్శన చేసి బాలింత మరియు శిశు ఆరోగ్యం గురించి తెలుసుకొని, మాతా శిశు సంరక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి బాలింతలకువి, కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించడం ద్వారా మాతా శిశు మరణాలను నివారించవచ్చని డి.ఎం. హెచ్. ఒ. ఆశ నోడల్ పర్సన్స్ కు సూచనలు చేశారు. బాలింతలలో, శిశువులలో ఏమైనా ప్రమాదకరమైన లక్షణాలు గుర్తిస్తే వెంటనే వైద్యాధికారికి తెలియజేయాలని చెప్పారు. శిశువుకు కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత ఇవ్వవలసిన అదనపు ఆహారం గురించి బాలింతలకు అవగాహన కలిగించాలి. ఈ కార్యక్రమంలో డి.పి.ఒ. రేనయ్య, పర్యవేక్షకురాలు మంగమ్మ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు.

## తడి గుడ్డతో మాలల గొంతు కోశారు

- శామీమ్ అక్తర్ కమిషన్ రిపోర్టు తప్పుల తడకా
- మాల విద్యార్థి జేఏసీ



**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** శామీమ్ అక్తర్ కమిషన్ మాలలకు అన్యాయం చేసిందని అదో తప్పుల తడకా అని, తెలంగాణ రాష్టంలో ఉన్నా ప్రజలే చెప్తున్నారని మాల విద్యార్థి జేఏసి నాయకులు ఆరోపించారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో మాల విద్యార్థి జేఏసీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాలల శ్రమ, కష్టం ఉందన్నారు. అలాంటి మాలలను ఈ రోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తడి గుడ్డతో మాలల గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లెక్కల ప్రకారం ఈరోజు వర్గీకరణ చేశారని ప్రశ్నించారు. శాసనమండలిలో మాట్లాడిన మాల కులానికి చెందిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జాతికి అన్యాయం చేసారని ఆరోపించారు. అదేవిధంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లి కార్జున్ కార్గే, లీడర్ అఫ్ పార్లమెంట్ ఓపోసిషన్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులని కలిసి వినతిపత్రలు ఇస్తామని తెలిపారు. శామీమ్ అక్తర్ కమిషన్ ని వెంటనే రద్దుచేసి జనాభా లెక్కల ప్రకారం ఏ తీయాలని డిమాండ్ చేయడం చేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్ ఆర్సీ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఇసుక అక్రమ రవాణా, అక్రమ మైనింగ్ చేసేవారికి జిల్లా ఎస్పీ హెచ్చరిక. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక అక్రమాలపై ఉక్కుపాదం మోపాలి అనే రివ్యూ మీటింగ్ లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ విభాగాన్ని డీఎస్పీ స్థాయి అధికారి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఒక సీఐ ఒక ఎస్సై తో పాటు పదిమంది పోలీస్ సిబ్బంది ఉంటారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ ఇసుక రవాణా జరిపితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వాళ్ల మీద అక్రమ మైనింగ్ ఆక్ట్ కింద మరియు గవర్నమెంట్ ప్రాపర్టీ తెప్ట, గవర్నమెంట్ ప్రాపర్టీ ధ్వంసం కింద కేసులు నమోదు చేసి వారి యొక్క జెసిబి లను మరియు ట్రాక్టర్లను సీజ్ చేసి వేలం పాట వేసి వాళ్ల మీద కేసులు వేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న ఇతర విభాగాల తోటి కోఆర్డినేట్ చేసుకొని ఇసుక అక్రమ రవాణా మరియు మైనింగ్ దానిమీద ప్రత్యేక పర్యవేక్షణ చేస్తామని జిల్లా ఎస్పీ కూడా ప్రత్యక్షంగా కొన్ని మండలాలు పర్యవేక్షిస్తారని చెప్పారు. ముఖ్యంగా వంగూరు, ఉప్పునుంతల, తెలకపల్లి, తాడూరు, కల్వకుర్తి, వెల్దండ, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ మండలాలలో ఉన్న పోలీస్ అధికారులు ఇతర విభాగాల తోటి కోఆర్డినేట్ చేసి ఇసుక అక్రమ మరియు అక్రమ మైనింగ్ జరగకుండా చూడాలని అనుమతులు లేకుండా ఎలాంటి ఇసుక అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని జిల్లా ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూర్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** పదేళ్ల కెసిఆర్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ఘనత బిఆర్ఎస్ పార్టీదని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.మంగళవారం మండలంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 53మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, శాధీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేస్తుందని అన్నారు. రైతు భరోసా కూడా ఒక ఎకరం నుండి రైతుల అకౌంట్లో జమ అవుతున్నాయని అన్నారు, గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేక నిరుపేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కుటుంబంలో అరులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, నాయకులు శివరామిరెడ్డి, రవీందర్, మండల యువజన అధ్యక్షుడు దండు ఆనంద్, వేణుగోపాల్, గడ్డం నరేష్, తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రాహమతుద్దీన్. ఆర్ ఐ శ్రీశైలం .జూనియర్ అసిస్టెంట్ పరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్డికాపూల్‌లో మురుగు సమస్య పరిష్కారం



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం-4 రెడ్ హిల్స్ పరిధిలోని లక్డికపూల్‌లో సీవరేజ్ ఓవర్ ఫ్లోను అధికారులు అరికట్టారు. జెట్టింగ్ యంత్రాన్ని ఉపయోగించి సిల్ట్ ను బయటికి తీసి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. ఫలితంగా సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్య పరిష్కారం అయింది. వాస్తవానికి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇక్కడ డీ-సిల్టింగ్ పనులు నిర్వహించి సిల్ట్ అంతా తొలగించారు. కానీ మళ్లీ అందులో వ్యర్థాలు వేయడం వల్ల అది పేరుకుపోయి మళ్లీ ఓవర్ ఫ్లో అయింది. ప్రజల అవగాహన లేమితో ఇలా చేయడం వల్ల సమస్య మళ్లీ ఉత్పన్నమయింది. ఇక నుంచి ఎవరైనా మ్యాన్ హోళ్లలో చెత్త, వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## జాతరలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- డిఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ లింగంపల్లిలో జరుగుతున్న ఎల్లమ్మ జాతర సందర్భంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలనీ నారాయణపేట డిఎస్పి ఎన్ లింగయ్య పోలీసులను ఆదేశించారు.మంగళవారం ఉదయం లింగంపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని డిఎస్పీ దర్శించుకున్నారు.అనంతరం జాతర వద్ద పోలీస్బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చూడాలని, ట్రాఫిక్ అంత రాయం లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి పార్కింగ్ ప్లేస్ లోనే పార్కింగ్ ఏర్పాటు చేయాలని అందుకు తగిన బందోబస్తు నిర్వహిం చాలని పోలీసులకు సూచిం చారు.భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూ లైన్స్ వద్ద బారికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిం చాలని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులనునియమించాలని రూరల్ ఎస్ఐ రాముడు కి సూచించారు.మహిళలు అమ్మాయిలను వేధింపులకు గురికాకుండా మఫ్టీ పోలీసు లతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైనా వేధిం పులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా తగిన సౌకర్యాలు కల్పిం చాలని ఆలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో రూరల్ ఎస్సై రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వ ఆయాంలో నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని సాయిని పల్లి శివారులోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మార్కండేయ పంప్ హౌస్ ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి పనులను పరిశీలించి మాట్లాడారు. కాలువల పనులు సకాలంలో పూర్తిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెండు పంటలకు నీళ్లు అందించేలా పనుల పురోగతి ఉండాలని నీటిపారుదల శాఖ ఇంజనీర్లను పార్థసారథి, శివరాంలను ఆదేశించారు. పంప్ హౌస్ ద్వారా ఎర్రకుంట, ఊర చెరువులను నింపి ఆయకట్టు రైతులకు, చుట్టూ ఉన్న పొలాలకు సాగునీరు అందించి రైతుల కండ్లల్లో ఆనందం నింపుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పరుగులు పెట్టేలా సహకరించాలని రైతులను కోరారు. మార్కండేయ పంప్ హౌస్ కాలువలను, కుంటలను కలియ తిరిగి పరిశీలించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ సర్పంచ్ గంగనముని తిరుపతయ్య, నజీర్ , పండ్ల పాషా, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ స్వామి, ఖలీల్, అవంతిశంకర్, అమృత్ రెడ్డి, తిరుపతయ్య, హరీశ్వర్ రెడ్డి. రాజేందర్ రెడ్డి, వీరేందర్, వాల్య నాయక్, మాన్య నాయక్, రాంచందర్ నాయక్, మోహన్ రెడ్డి, మలేష్ యాదవ్, గోవిందు నాయక్ ఉన్నారు.

## అర్హులందరికీ ఇండ్ల మంజూరు

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనాకు భూమి పూజ
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరీకై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహానికి శాసనసభ సభాపతి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందిస్తూ ...ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రెండో విడతలో బండలు కలిగి ఉన్న ఇండ్లను గుర్తించి అట్టివారికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఇండ్ల కోసం ఎంపిక చేసే లబ్ధిదారుల విషయం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన వారిని ఎంపిక చేసి లబ్ధి చేకూరే విధంగా అధికారులు, నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సభాపతి సూచించారు. భూమి పూజ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణయ్య, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
12 ఫిబ్రవరి 2025

# మిర్చి ధరలు పెంచాల్సిందే..

- మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలి..
- గిట్టుబాటు ధర కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్
- 17న తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ.23వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి నున్నా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే లక్ష బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ.14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ.13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ.6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ ధర్మా ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తే 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. దానిని ఖమ్మం మార్కెట్‌లో రూ.11వేలకు విక్రయించాడని, ధర బాగా తగ్గిందనే మనోవ్యథతో చేను దగ్గరకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని వివరించారు. అంతకుముందు కూసుమంచిలో ఓ రైతు, రఘునాథపాలెం మండలం రేగులచలకకు చెందిన మాధవరావు, కోటపాడు రైతు భూపతిరావు ఇలా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) బృందం మార్కెట్‌ను సందర్శించినప్పుడు రోజుండే ధర కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతున్నారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ యథాస్థితేనని చెప్పారు.దీనిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు నష్టపోకుండా చూడాలని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలిచ్చినా ఉపయోగం లేదన్నారు.

### మిర్చి బోర్డు ఏర్పాటుకు డిమాండ్..

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో రైతులు ఆందోళనలతో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా ఖమ్మం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లు జరిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. సుగంధ ద్రవ్యాల జాబితాలో ఉన్న మిర్చి బోర్డు ప్రస్తుతం కేరళలో ఉందని, మద్దతు ధర కోసం దానిని ఏపీ, తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నుంచి మిర్చి రైతులతో సమావేశాలు నిర్వహించి ఆందోళనలకు సమాయత్తం చేస్తామన్నారు. మిర్చి ధరలపై తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్ త్రిషను ఘనంగా సన్మానించిన ఏఆర్కే గ్రూప్



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** అసాధారణమైన పనితనం, వినూత్న రూపకల్పన, పర్యావరణ పరిరక్షణ పట్ల నిబద్ధతకు పేరుగాంచి న నివాస, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజె క్టులలో విశ్వసనీయమైన సంస్థ ఏఆర్కే గ్రూప్, 20 25 అండర్-19 టి 20 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెం ట్‌లో భారత దేశం తరపున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన జి.త్రిష విజయాలను గుర్తిస్తూ మంగళ వారం బంజారాహిల్స్ పార్క్ హయత్ ప్లేస్ లో ఏఆర్‌కె గ్రూప్ చైర్మన్, ఎండీ గుమ్మి రామ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం నుండి వచ్చిన జి.త్రిషకు ఏఆర్కే గ్రూప్ గత 6 సం.లుగా మద్దతు ఇస్తోంద న్నారు. క్రికెటర్‌గా ఆమె ప్రయాణంలో ఆమెకు పూ ర్తి సన్నిహితంగా ఉందన్నారు. భారత బ్యాడ్మింటన్ లెజెండ్, మెంటర్ పుల్లెల గోపీచంద్, మాజీ భారత క్రికెటర్, చీఫ్ సెలెక్టర్ ఎం.ఎస్.కె ప్రసాద్, రిటైర్డ్ ఐపీ ఎస్ అధికారి, మాజీ డిజిపి ఎం.మహేందర్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ జిహెచ్ఎంసి కమిషనర్ జనార్ధన్ రెడ్డి, కలిదిండి వెంకట విష్ణు రాజు చైర్మన్-అంజనీ విష్ణు హెూల్డింగ్స్, శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, ఇతర ప్రముఖుల సమక్షంలో గుమ్మి రామ్ రెడ్డి ఘనంగా సత్కరించారు.

## గెలుపుతో బీసీల రాజ్యాధికారానికి బాట



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** వరంగల్-నల్లగొండ-ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన గెలుపు ద్వారా బీసీల రాజ్యాధికారానికి బాట పడుతుందని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సబ్బండవర్గాల మద్దతుతో బరిలో ఉన్నానని పేర్కొన్నారు. ఉపాధ్యాయ మిత్రుల ఆశీర్వాదంతో చట్టసభలో అడుగుపెడతానని విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మనోరమ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పిఆర్‌సి అమలు కొరకు బలమైన పోరాటం నిర్వహిస్తానని చెప్పారు. విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు ప్రభుత్వ ప్రకారంగా రావాల్సిన బెనిఫిట్స్ కొరకు నిరంతరం పోరాటం చేస్తానన్నారు.తెలంగాణలో బీసీ శకం ఆరంబమైందనీ,92 శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓటర్లు ఉన్న ఎన్నికల్లో 8 శాతం ఉన్న ఓసీలను ఇప్పటి వరకు గెలిపిస్తూ వచ్చామని, ఇకముందు అలా జరగదని అన్నారు.ఉపాధ్యాయ సంఘాల సమస్యలు పరిష్కారం కావాలన్నా, తెలంగాణలోనా గెలుపుతో సామాజిక న్యాయం మొదలయితది అన్నారు. సామాజికంగా, రాజకీయంగా తెలంగాణలో అనేక మార్పులు వస్తాయని, ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాల ఉపాధ్యాయులు ఈసారి బీసీ బిడ్డనే కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు పంకజ్ యాదవ్ పాల్గొన్నారు.

# కులాల మధ్య రాజకీయ పార్టీల చిచ్చు

- తాండూర్ నుండి ఢిల్లీ దాకా ఉద్యమిద్దాం
- బీసీ మహిళా కార్యవర్గ సమావేశంలో బీసీ నేత రాజ్ కుమార్

**తాండూరు, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** బీసీ సమాజాన్ని ఐక్యమత్యం చేసే శక్తి మహిళలకుఉందని తాండూర్ బీసీ మహిళలు యావత్ బీసీ సమాజానికి ఆదర్శంగా నిలవాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలో తాండూర్ నియోజకవర్గ బిసి మహిళా అధ్యక్షురాలు కే అనిత ఆధ్వర్యంలో బీసీ మహిళా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజకుమార్ మాట్లాడుతూ 77 సంవత్సరాల భారత స్వతంత్ర దేశంలో బీసీలకు సమాన వాట దక్కలేదని నేటికీ అగ్రకులాలే రాజకీయాల్లో క్రియాశీలకంగా ఎదిగారని బీసీలను మాత్రం బిచ్చగాళ్ళగానే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోట మహిళలు పోటీ చేయాలని వారికి బీసీ సంఘం, జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మద్దతు లభిస్తుందని తెలిపారు. జిల్లా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి, రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకూర్ మహిళా నియోజవర్గ అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ తాండూర్ నుండి ఢిల్లీ వరకు పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని, బీసీల ఐక్యమత్యంగా ఉన్నామని చెప్పడానికి నేటి కార్యవర్గ సమావేశం ఒక ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకూర్, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి నరసమ్మ, మహిళా సంఘం తాండూర్ డివిజన్ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, విజయలక్ష్మి, కార్యదర్శి జగదీశ్వరి ,బిసి ఉద్యమ నాయకురాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా మహిళా కార్యదర్శిగా లక్ష్మీనర్సమ్మ, తాండూర్ డివిజన్ ఉపాధ్యక్షులుగా మహిళా ఉప అధ్యక్షురాలుగా మంజుల, విజయలక్ష్మి, కార్యదర్శిగా జగదీశ్వరి లకు జాతీయ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మధులత శ్రీనివాస్ చారి, రాష్ట్ర నాయకులు సయ్యశుకుర్ నియామక పత్రాలు అందజేశారు.

## ఎల్లుండి లగచర్ల రైతులతో కలెక్టర్ భేటీ

- ఎకరాకు పరిహారంపై చర్చ



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగ చెర్ల గ్రామ రైతులతో సంప్రదింపుల కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 13 నాడు సమీకృత కలెక్టర్ కార్యాలయము సమావేశం హాలు నందు మధ్యాహ్నం లగచెర్ల గ్రామ శివారు లో గల సర్వే నెంబర్ 102,117,120, 121,అసైండు భూమిసర్వే నెంబర్ల రైతులతో భూమి ఎకరాకు పరిహారం నిర్ణయించడం కొరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మోడీ విధానాలు నచ్చి బీజేపీలో చేరా..



**బాలానగర్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న ప్రజా సంక్షేమ విధానాలనుంచి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని సేవలాల్ సేన జాతీయ అధ్యక్షుడు సభావాట్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ తదితరులతో కలిసి సేవలల్ సేన శ్రీను నాయక్ దంపతులు డీకే అరుణను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగిందన్నారు. ఢిల్లీ కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కూడా మర్యాదపూర్వకంగా కలిసినట్లు వివరించారు.
ఈ సందర్భంగా కిషన్ రెడ్డి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నందు సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెఫర్ ఇంటర్ నెట్ డే అనేది ఆన్ లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకి అవగాహన కల్పించటానికి చేపడుతున్న కార్యక్రమమని అన్నారు.ఆధార్, పాన్ లేదా బ్యాంక్ వివరాలకు సంబందించిన ఓటిపిని ఎవరైనా ఫోన్ లో అడిగితె చెప్పవద్దని అన్నారు.డబ్బులు చెల్లించేటప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్ లైన్ లో ఎవరికి వ్యక్తగత సమాచారం పంచుకోరాదని అన్నారు.తెలియని వారు ఏమైనా ఆన్ లైన్ లింక్ లు పంపితే వాటిని వెంటనే తొలగించాలని, ఆన్ లైన్ లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తదనే అఫర్లను నమ్మవద్దని సూచించారు.సైబర్ నేరాల వల్ల ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, తదుపరి అధికారులు సమస్యని పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.సైబర్ హైజీన్ అనేది వ్యక్తులు తమ ఫోన్, కంప్యూటర్ తదితర పరికరాలలో వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకింగ్, మాల్వేర్ వంటి వాటి నుండి సంరక్షించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీనివాసరాజు, పద్మారావు, ఎల్డిఎం బాపూజీ, ఈడిఎం గఫార్, ఎన్ఐసి సిబ్బంది అర్షద్, లావణ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండల పరిధిలోని 10 ఎంపీటీసీ స్థానాలైనటువంటి ఐలాపురం, చిల్లాపురం తుంగపాహడ్,సామ్యగాని తండా,జప్తి వీరప్పగూడెం, వెంకటాద్రిపాలెం, చింతపల్లి, కొత్తగూడెం, లక్ష్మీపురం, గూడూరు గ్రామాలలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో సమస్యలను నాయకుల సమస్యలను, కార్యకర్తలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం కట్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను గుర్తిస్తామనీ వారికి అండగా ఉంటామని అన్నారు. అలాగే వారి నుంచి సేకరించిన సమస్యలను ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అలాగే ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్‌లకు తెలియజేసి వారందరి సహాయ సహకారాలతో ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సమస్యలను పరిష్కరించేలా చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఏవిధంగా కష్టపడి పనిచేసారో అదే విధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా పని చేసి కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి




**దేవరకొండ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ బరిలో నిలిచేందుకు సిద్ధంకావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేవరకొండ పట్టణంలోని స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సిపిఐ నియోజకవర్గ అన్ని మండలాల కార్యవర్గ సభ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్లా వెంకట్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానలలో పోటీచేసి ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ సర్వే బిసి కులగణనతోపాటు 30ఏండ్ల సుదీర్ఘపోరాటమైన ఎసిసి వర్గీకరణను ఆమోదిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చేసిన ఆమోదాన్ని స్వాగతిస్తున్నామని, అట్టి ఆమోదాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్లో చట్టం చేసి ఈవర్గాలకు నాయ్యం చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీరు అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏ ఒక్క అంశాన్ని కూడా నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు సంక్షేమ పథకాలు ఇచ్చే పక్రియ వెంటనే చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు బుచ్చిరెడ్డి, ఎండీ మైనోద్దీన్, పోలె వెంకటయ్య, కుంభం జయరాములు, బొమ్మ అచ్చయ్య, యాసాని పాండురంగ రెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, అన్ని మండలాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన




**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు,రాష్ట్ర పర్యావరణ,అటవీ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్,వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి10 వరకు స్వీకరించిన నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.సోమవారం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కాగా, నామినేషన్ల సమయం ముగిసిన తర్వాత మొత్తం 23 మంది అభ్యర్థులు 50 నామినేషన్ సెట్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తుండు ఉపేందర్ నామినేషన్ పత్రాలపై సంతకం లేని కారణంగా రిటర్నింగ్ అధికారి ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు నిలిచారు.నల్గొండ అదనపు కలెక్టర్, వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఉన్నారు.

# భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి11 (జనంసాక్షి)**

: భూ సంబందిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకై ఏర్పాటు చేసిన 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రెవెన్యూ, పోలీసు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీసు అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న పలు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే అవసరమైన చోట హద్దులు గుర్తించుటకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో వెళ్లి భూ హద్దులను గుర్తించాలన్నారు. పోలీసు శాఖతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై ఫిర్యాదులను అందించవచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సమ్మేళన సభలో గుస్సాడి నృత్యం చేసిన కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి)**

: ఇంద్రవెల్లి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం జిల్లా లెవెల్ ట్రైబల్ కల్చరల్ మీట్ 2024-25 కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఛాయ చిత్ర కళ, తదితర వాటిని ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ భారత దేశంలో వివిధ జాతులు, వివిధ సంస్కృతులు భిన్న దృక్పదాలు ,భిన్న తెగలు ఉన్నప్పటికీ ఒకరి సంస్కృతి నుండి ఇంకొకరి సంస్కృతికి చాలా విషయాలు మానవ మాధ్యమం ద్వారా చేరి ఒక స్నేహ సంబంధాన్ని మానవ బంధాలను పెంచే విధంగా తోడ్పడుతున్నాయనితెలిపారు. ,ప్రతి ఒక్కరూ తమ సంస్కృతిలో ఉన్న గొప్ప తనాన్ని చాటి చెప్పుకునే అవకాశం మనకు రాజ్యాంగం కల్పించిం దన్నారు. .మన సంస్కృతిని కాపాడు కుంటూ ఇతర సంస్కృతులను గౌరవించడం తద్వారా సమాన తను సాధించడమే లక్ష్యంగా సమగ్ర శిక్ష తెలంగాణ వారు ఈ సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలో సంస్కృతి సమ్మేళనం,- భిన్న సంస్కృతులు ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇంద్రవెల్లి లో నిర్వహించుటకు, అందులో గోండు



సంస్కృతిలోని చిత్రకళ ,నృత్య కళ -గుస్సాడీ థింసా లను పిల్లలకు నేర్పి వారిచే ప్రదర్శనలు ఇప్పించడానికి రెండు రోజుల వర్క్ షాప్ ను ఫిబ్రవరి 10, 11 తేదీ లలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ రోజు జరిగిన సంస్కృతి సమ్మేళన సభ నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలందరూ గుస్సాడి, థింసా, తీజ్ నృత్యాలను ఎంతో కన్నుల పండు గగా ప్రదర్శించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు వేసిన వివిధ రకాల నృత్యాలను తిలకించి, చిన్నారులతో కలసి ఆదివాసీ గిరిజన గుస్సాడీ నృత్యం చేసి ఆకట్టుకున్నారు కార్యక్రమంలో డీఈవో ప్రణీత ఎమ్మార్వో ప్రవీణ్ , సెక్టార్అధికారి ఉదయశ్రీ ఎంఈఓ శ్రీ మను కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సాకేత్ రామ్ మోహన్ , ఏపిసి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

**సింగరేణి భవన్ లో నిర్వహించిన సీనియర్ అధికారులు**

**(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)**

ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ శ్రీమతి సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఎన్నిక

**వరంగల్ ఏరియా -3 అడ్వైజరర్స్ గా అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్**

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11(జనంసాక్షి) :**




ఆరోగ్యంగా ఉండాలంటే నడక, జిమ్, స్విమ్మింగ్, యోగా, సైక్లింగ్, లాఫింగ్ క్లబ్ లలో చేరండి ఆరోగ్యంగా ఉండండి అని ఎం.ప్రభావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రతి రోజు నడకతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని వాకర్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి హన్మకొండలోని టిటిడి కల్యాణ మండపంలో 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ గవర్నర్ కె.భారతితో కలిసి కేబినెట్ ప్రమాణ స్వీకార స్వీకారోత్సవ సమావేశంలో ప్రసంగించారు. ఈ సమావేశంలో శ్రమానందం, నాగభూషణం, కృష్ణకు మారి, కుమారస్వామిగౌడ్, లక్ష్మినారాయ ణ, శ్రీనివాస్ గౌడ్, సారంగపాణి, గోపాల్ రెడ్డి, రాజు ఉమ్మడి జిల్లా వాకర్ అసోసియేషన్ల జిల్లా ప్రతినిధులు , వరంగల్ ఏరియా -3 పరిధిలోని పిఎస్ టి లు పాల్గొన్నారు. 303 డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కేబినెట్లోకి అడ్వైజర్లుగా "అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్" లు ఎన్నికైనారు. జి.రవీందర్, జి.రమణారెడ్డి, నర్సయ్య, జి.కోటేష్, వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లుగా, పి.కిషన్ రావు, కెసి మూర్తి, రఘునం దన్ రాజు, ఎస్.సంపత్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు గా, నరసింహస్వామి, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మధుసూదనచారి, శ్రీనివాస్, ఆంజిబాబు కుమార్, సుమన్, వెంకటేష్, అశోక్, స్వామి లు ఎన్నికై

, ప్రమాణ స్వీకారం చేసిన సంద ర్భంగా వారిని ఉమ్మడి జిల్లా వాకర్ అసోసియేషన్ల కమిటీ సభ్యుల పక్షాన హృదయ పూర్వక శుభాకాం క్షలు తెలిపారు. 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వరంగల్ ఏరియా -3 అడ్వైజరర్స్ గా అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి ఎన్నికయ్యారని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభా వతి గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవం సమావేశంలో పాల్గొని వారిని అభినందించారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి

**సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి**

**రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ షేక్ రియాజ్**

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా వరంగల్ తూర్పు డిగ్రీ కళాశాల యందు, రాజనీతి విభాగధిపతి డాక్టర్. మాధవి నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ కెరీర్ గైడెన్స్ ఆఫ్టర్ డిగ్రీ వాట్ నెక్ట్స అనే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ షేక్ రియాజ్ పాల్గొన్నారు . కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థినులకు భవిష్యత్తుని ఎలా అభివృద్ధి చేసుకోవాలో తెలియజేసారు గ్రూప్ 1,2గురించి ఎలా సంసిద్ధులవ్వాలో చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసిం చటం ద్వారా సమాజంలో వుండే గౌరవాన్ని గురించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని చెప్పారు.విద్యార్థినిలకు కాంపిటేటివ్ బుక్స్ ఇస్తానని చెప్పారు. కాలేజీ లైబ్రరీలో సివిల్ సర్వీసెస్ కి సంబందించిన సిలబస్ కాపీలను ఉంచాలని అపుడే విద్యార్థినిలకు చదవాలనే కుతూహలం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా.రాధిక వైస్ ప్రిన్సిపల్ డా. మమత మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం మహాభాగ్యం.. నడవండి.. నడిపించండి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11(జనంసాక్షి)**

:ఆరోగ్యంగా ఉండాలంటే నడక, జిమ్, స్విమ్మింగ్, యోగా, సైక్లింగ్, లాఫింగ్ క్లబ్ లలో చేరండి ఆరోగ్యంగా ఉండండి అని ఎం.ప్రభావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ప్రతి రోజు నడకతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని వాకర్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి హన్మకొండలోని టిటిడి కల్యాణ మండపంలో 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ గవర్నర్ కె.భారతితో కలిసి కేబినెట్ ప్రమాణ స్వీకార స్వీకారోత్సవ సమావేశంలో ప్రసంగించారు. ఈ సమావేశంలో శ్రమానందం, నాగభూషణం, కృష్ణకు మారి, కుమారస్వామిగౌడ్, లక్ష్మినారాయ ణ, శ్రీనివాస్ గౌడ్, సారంగపాణి, గోపాల్ రెడ్డి, రాజు ఉమ్మడి జిల్లా వాకర్ అసోసియేషన్ల జిల్లా ప్రతినిధులు , వరంగల్ ఏరియా -3 పరిధిలోని పిఎస్ టి లు పాల్గొన్నారు. 303 డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కేబినెట్లోకి అడ్వైజర్లుగా "అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్" లు డిప్యూటీ గవర్నర్లు గా ఎన్నికైనారు. జి.రవీందర్, జి.రమణారెడ్డి, నర్సయ్య, జి.కోటేష్, వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లుగా, పి.కిషన్ రావు, కెసి మూర్తి, రఘునందన్ రాజు, ఎస్.సంపత్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీలు గా, నరసింహస్వామి,



రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మధుసూదనచారి, శ్రీనివాస్, ఆంజిబాబు కుమార్, సుమన్, వెంకటేష్, అశోక్, స్వామి లు ఎన్నికై , ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని ఉమ్మడి జిల్లా వాకర్ అసోసియేషన్ల కమిటీ సభ్యుల పక్షాన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ వరంగల్ ఏరియా -3 అడ్వైజరర్స్ గా అన్నమనేని సుధాకర్ రావు, బుర్ర జగదీశ్వర్ గౌడ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి ఎన్నికయ్యారని ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎం.ప్రభావతి గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవం సమావేశంలో పాల్గొని వారిని అభినందించారు.




# బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పిస్తాం

**వరంగల్ వన్ డిపో మేనేజర్ మోహన్ రావు**

**పాలకుర్తి, ఫిబ్రవరి 11(జనంసాక్షి)**

బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తామని వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగాల మోహన్ రావు అన్నారు. మం గళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ను సందర్శించి పరిశీలించారు. బస్టాండ్ ఆవరణ అంతా కలియ తిరిగారు. మూత్రశాలలు, ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం గురించి తెలుసుకున్నారు. పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు పవన్ కుమార్, లింగారెడ్డిల సహకారంతో బస్టాండ్ ను పునరుద్ధరించడంతో పాటు ప్రయాణికులు కూర్చునేందుకు బెంచీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఆవరనలో సీసీ వేయడంతో పాటు ప్రహరి గోడ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట ఎస్సై లింగారెడ్డి ఉన్నారు.

# స్వదేశీ మేళాలో ప్రారంభమైన ఉద్యోగ మహోత్సవ్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 (జనంసాక్షి) :**



**ఉద్యోగ స్టాల్స్‌ను ప్రారంభించిన స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు**

స్వదేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం మంగళవారం రోజున కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఇట్టి ఉద్యోగ మహోత్సవ్ ప్రోగ్రామ్స్ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు ప్రారంభించారు.110 కంపెనీలు, వివిధ సంస్థలు ఇక్కడ ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దాదాపు 6000 నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్స్ కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వదేశీ మేళ బాధ్యులు ముక్క హరీష్ బాబు మాట్లాడుతూ... స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగాల కల్పన కోసం 110 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేశారని , దాదాపు 1000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం ఇక్కడ జరుగుతుందన్నారు. స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ... స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున పది గంటల నుండి ఒంటిగంట వరకు పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా పిటిసి సూపరింటెంట్ శ్రీనివాస సుంకర , మాజీ డిఆర్డిఓ డైరెక్టర్ డాక్టర్ సతీష్ రెడ్డి, విజయానంద్, ఇంద్రసేనారెడ్డి లాంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం వేళ ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు 6 నుండి 9.30 వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, గంప వెంకట్, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో బీర్ల ధరలకు రెక్కలు

**దంచి కొడుతున్న సిండికేట్లు**

**ఎం ఆర్ పిని మించి అమ్మకాలు**

**ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఎక్సైజ్ అధికారులు**

**కాటారం జనవరి 11( జనం సాక్షి )**

కాటారం మద్యం దుకాణాలలో బీర్ల ధరలకు రెక్కలు వచ్చాయి. సిండికేట్ అయిన మద్యం వ్యాపారులు బీర్ల ను అధిక ధరలకు అమ్ముచు సొమ్ము చేసుకుంటున్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో మద్యం ప్రియులు కింగ్ ఫిషర్ కంపెనీ బీర్ల కోసం తహతలాడుతున్నారు. దీన్ని ఆసరా చేసుకున్న మద్యం వ్యాపారులు ఎమ్మార్పీ రూ. 160 ఉన్న స్ట్రాంగ్ బీర్ కు 20




రూపాయలు అదనంగా జోడిస్తూ, బెల్ట్ షాప్ నిర్వాహకులకు రూ. 20 అదనంగా అదనంగా జోడిస్తూ విక్రయాలు చేపడుతున్నారు. 160 రూపాయలకు దొరికే బీరుకు మద్యం షాపుల్లో రూ. 180 అమ్ముచుండగా బెల్ట్ షాపులలో ఒక స్ట్రాంగ్ బీరు 220 లభిస్తుంది. ఇలా అమ్మకాలు చేపడుతూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఈ విషయంపై మద్యం ప్రియులు సంబంధిత శాఖ అధికారులకు చరవాణి ద్వారా తెలియపరిచిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ప్రభుత్వం కింగ్ఫిషర్ కంపెనీ బీర్లకు రేటు పెంచే అవకాశం ఉండడంతో దీనిని ఆసరాగా చేసుకున్న మద్యం వ్యాపారులు పాత స్టాక్ కు నూతన ధరలతో అమ్మకాలు చేపడుతున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్యను వివరణ కోరగా ఎమ్మార్పీ రేట్లకే మద్యం విక్రయాలు చేపట్టాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని తెలిపారు...

# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూనిర్వాసితులతో కలెక్టర్ ముఖాముఖి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11 (జనం సాక్షి):**

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. మొగుళ్ళపల్లి మండలం ఇస్సీపేట, రంగాపురం గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పుతున్న రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న క్రమంలో భూ సేకరణ ప్రక్రియ చేపట్టినట్లు



తెలిపారు. మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ పేట, రంగాపూర్, మేదర మెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాలలో సుమారు8.78 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే వెళ్తున్న క్రమంలో రైతులనుండి భూసేకరణ చేపట్టామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామన్నారు. రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా)ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటకు మార్చాలని రైతులు కోరగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మార్చుటకు ప్రయత్నిస్తానని కలెక్టరు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కలెక్టర్ తమ వ్యవసాయ భూములను సందర్శించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే పి.డి దుర్గా ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.డీ సునీల్, ఆర్డీఓ రవి,తహసీల్దార్ సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవ సహకార సంఘంలో 75 లక్షల భారీ కుంభకోణం

- ఉద్యోగులు డబ్బులు కాజేసిన వైనం
- ఆ ఉద్యోగులపై పోలీస్ కేసు ఎందుకు పెట్టలేదు..?
- ఇప్పటివరకు ఆ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదు..?
- ఇందులో పాలకవర్గం పాత్ర ఉందా..?



**మర్రిగూడ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** రైతు సేవ సహకార సంఘంలో 75 లక్షల భారీ కుంభకోణం,నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో రైతు సేవ సహకార సంఘంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు కలిసి ఈ భారీ కుంభకోణానికి తెర లేపారు, 2020 నుండి 2024 వరకు రైతులు జమ చేసిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా 75 లక్షల వరకు డబ్బులను పక్కదారి పట్టించారు. శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ బాలం నరసింహ రైతులు చెల్లించిన డబ్బులను సంఘం అకౌంట్లో జమ చేయకపోవడంతో వీరి ప్రవర్తన పై అనుమానం రావడంతో 12 డిసెంబర్ 2024 జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేయగా ఆ ముగ్గురికి షోకాస్ నోటీసులను పంపించడం జరిగింది. కొంత చెల్లించిన మొత్తం చెల్లించకపోవడంతో మంగళవారం పాలకవర్గం సమావేశం నిర్వహించింది. సంఘంలో జరిగిన అవినీతిని వివరించడం జరిగింది. ఇదిలా ఉంటే అప్పుడు ఎందుకు ఈ విషయాన్ని బయటపడలేదని, పోలీస్ స్టేషన్లో ఆ ముగ్గురుపై ఎందుకు కంప్లీట్ చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి,మార్చి నెలలో జరిగే ఆడిటింగ్లో అసలు పాలకవర్గం ఈ అవినీతిని ఎందుకు బయట పెట్టలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాలకవర్గం ముగుస్తుండడంతో లీకులు బయటపడ్డాయా..?అని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. సొసైటీలో పనిచేసే ముగ్గురు సిబ్బంది ఒకరు రూ.40 లక్షలు,మరొకరు రూ.13 లక్షలు,వేరొకరు రూ.12. లక్షల50 వేలు సొంత అవసరాలకు వాడుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరిగే పాలకవర్గం మీటింగ్లో సొసైటీ మొత్తం లావాదేవీల గురించి సీఈవో చర్చ పెడతారు.కానీ,ఇంత పెద్ద స్కాముపై ఎందుకు చర్చ జరగలేదనేది మండలవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శివన్నగూడ గ్రామంలో ఉన్న రైతు సేవ సంఘం సుమారు 50 ఏళ్ల నుంచి రైతులకు సేవలు అందిస్తుంది.2016లో రిటైర్డ్ అయిన ఉద్యోగికి నెలకు రూ.50 వేలకు పైన వేతనం ఇస్తూ ఎందుకు కొనసాగిస్తున్నారు.? ఇందులో పాలకవర్గం పాత్ర ఏమైనా ఉందా అని అనుమానాలు కొనసాగుతున్నాయి, నాలుగు సంవత్సరాలైనా ఇంత అవినీతి జరిగిందంటే ఇంతకు మునుపు జరిగిన ఆడిట్లపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, రైతుల సొమ్మును దోచుకున్న ఉద్యోగులను కఠినంగా శిక్షించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్,ఓట్ల లెక్కింపు చేపట్టాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టే ఆర్జాల భావి వద్ద ఉన్న గోదామును తనిఖీ చేసి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్లతో సమీక్షించారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలనకై వచ్చిన ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమద్ నదీమ్ కు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ,అదనపు కలెక్టర్,ఇంచార్జి డిఆర్ఓ,జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్లు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు నలుగురు కోహెడ విద్యార్థులు

**కోహెడ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు కోహెడ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. మహమూద్ ఒక ప్రకటనలో తెలిపారు. బొడిగె దీక్షిత, సగీరా తబస్సుం, జాలిగం వేదాక్షరి, గడ్డం శ్రీశాంక ఎంపికయ్యారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముంజ మంజుల కమిటీ సభ్యులు అభినందించారు.

# ఏపీ నుంచి వచ్చే కోళ్లు వెనక్కి..

**మానవపాడు, ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం పరిధిలోని.. పుల్లూరు టోల్ గేట్ దగ్గర కోళ్లు, బాతులకు వచ్చే ఏవీఎస్ ఇన్ఫ్లూయెంజా వ్యాధి నివారణకు మంగళవారం జిల్లా వెటర్నరీ శాఖ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన పుల్లూరు టోల్ ప్లాజా వద్ద ఉండవెల్లి ఎస్ఐ మహేష్, వెటర్నరీ డాక్టర్ శంకరయ్య, ఇతర అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఫోల్లు బాతులకు వచ్చే ఏవీఎస్ ఇన్ ఫ్లూయెంజా వ్యాధి నివారణకు వెటర్నరీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన పుల్లూరు టోల్ ప్లాజా వద్ద మంగళవారం తనిఖీలు నిర్వహించారు. బ్రాయిలర్ కోళ్ల బాతుల లోడుతో రాష్ట్రంలో వస్తున్న వాహనాలను తిప్పి పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు బన్నీ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

# అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పిడమర్తి రవి



**శంషాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాదిగ నాయకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను, మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సురేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నే మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో అసిఫాబాద్ జిల్లా చెందిన నిందితుడు అరెస్టు

- 359 గ్రాముల గంజాయి స్వాధీనం



**సిద్దిపేట, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** గంజాయి కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన విషయము విధితమే ఏడవ నిందితున్ని మంగళవారం రోజు అరెస్టు చేయడం జరిగింది.రవి జాదవ్,సందీప్ జాదవ్, తండ్రి మధుకర్ జాదవ్ నివాసం ఏసాపూర్మధిరగ్రామం అంతాపూర్ మండలం కేరమేరి, జిల్లా ఆసిఫాబాద్. వీరు మధ్యాహ్నం సమయమున పై నిందితుడు గంజాయి అమ్మడం గురించి జెపి తాండకు వచ్చినాడని నమ్మదగిన సమాచారం రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిబ్బందితో కలిసి వెళ్లి పై గంజాయి కేసులో ఏడవ నిందితున్ని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న 359 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించిటం జరిగిందని ప్రకటనల లో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.

# అక్రమ పిడిఎస్ రైస్ పట్టివేత



**గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల మండల పరిధిలోని కాకులారం గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రూరల్ ఎస్సై శ్రీకాంత్ పీడీఎస్ రైస్ తరలిస్తున్న వాహనాన్ని గద్వాల మండలం కాకులారం గ్రామంలో పట్టుకొని తనిఖీ చేయగా అందులో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించినట్లు తెలిపారు.వాహనాని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.వీరేష్,రాజు అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# విద్యార్థుల వివరాల నమోదులో ఏలాంటి తప్పులు దొర్లరాదు

- అర్హత గల విద్యార్థులకు రవాణా సౌకర్యం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** విద్యార్థుల వివరాలు ఆన్ లైన్ నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ ఫర్మేషన్ సిస్టం ఫర్ ఏడ్యూకేషన్ ప్లస్ కి సంబంధించి సిఆర్పి, యంఐయస్ కో ఆర్డినేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొని మాట్లాడారు. యు డైస్‌ప్లస్‌లో విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు,పాఠశాల మౌళిక సదుపాయాలకి సంబంధించిన వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా పాఠశాల నుండి సేకరించి జిల్లా కార్యాలయానికి పంపించాలని అన్నారు.ఆఫార్ ఐడిలకు సంబంధించి త్వరగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వం అలవర్చుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలి



**కోహెడ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి మండలంలోని బస్వాపూర్, బత్తులవానిపల్లి, చంద్ర నాయక్ తండా, పోరెడ్డిపల్లి, నాగసముద్రాల, కాచాపూర్, మైసంపల్లి, సముద్రాల గ్రామాలలోని పాఠశాలలను మండల విద్యాధికారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా అన్ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చదవడం, వ్రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు వస్తున్నాయో లేదో విద్యార్థులను స్వయంగా పరీక్షించి తెలుసుకోవడం జరిగిందని మండల విద్యాధికారి రాళ్ళ బండి పద్మయ్యతో కలిసి విద్యార్థులకు స్వయంగా బోర్డుపై లెక్కలు వేసి విద్యార్థులచే చేయించారు. మైసంపల్లి, సముద్రాల పాఠశాలలను సాయంత్రం వేళ ఆకస్మికంగా సందర్శించి అక్కడ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పెషల్ క్లాసులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో దారుర్ ఎస్సై వేణుగోపాల్ గౌడ్

- ఎస్సై తోపాటు ఆయన డ్రైవర్ అరెస్ట్
- 30 వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత
- నాగసముందర్ గ్రామ వ్యక్తిని కేసు నుంచి తప్పించడానికి లంచం అడిగిన ఎస్ఐ
- ఏసీబీ అధికారుల అదుపులో ఎస్సై
- ఏసీబీ కోర్టులో హాజరు పరిచనున్నట్లు సమాచారం



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** అధికారుల అండతో కొందరు.. ప్రజా ప్రతినిధుల అండతో మరికొందరు. అధికారులు లంచం సొమ్ముకు మరిగి పోలీస్ స్టేషన్ కు వచ్చేవారిని పీడిస్తే పర్యావసనం ఇలాగే ఉంటుందని చెప్పుకోవచ్చు... వికారాబాద్ జిల్లా ధరూర్ పోలీస్ స్టేషన్ పై మంగళవారం సాయంత్రం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఎస్సై వేణుగోపాల్ గౌడ్ ఒక కేసులో 30 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఎస్సై తో పాటు ఆయన డ్రైవర్ బీరప్పను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. నాగసముందర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని కేసు నుంచి తప్పించడానికి 70 వేల లంచం డిమాండ్ చేసి 30 వేల లంచం తీసుకుంటుండగా ఎస్సై వేణుగోపాల్ గౌడ్ ఏసిబి అధికారులకు దొరికిపోయారు . ఎస్సై వేణుగోపాల్ గౌడ్ పనితీరుపై నాగసముందర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఈ మేరకు ఏసీబీ అధికారులు వల్ల పని సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. వీరిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరచనున్నారు. ఎస్సై వేణుగోపాల్ గౌడ్ బషీరాబాద్ తాండూర్ పోలీస్ స్టేషన్ లో పనిచేసి ధరూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.

## గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపులు

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు

**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారాలలో క్రమంగా సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగుల సర్టిఫికెట్స్ కొత్తవి, రెన్యువల్ కొరకు వికలాంగులు ముందుగానే మీ సేవ కేంద్రాలలో ఈనెల స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, నిర్ణయించిన తేదీల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రికి హాజరు కావాల్సిందిగా కోరారు. హాజరైన వారికి అదేరోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 18,25 తేదీలలో కంటి, శారీరక, మానసిక వికలత్వం గల వారికి, 12, 19 శారీరక వికలత్వం, శారీరక మానసిక వికలత్వం గల వారికి 14,21,28 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గల వారికి ఈ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో తెలియజేశారు.

## జిల్లాలోని ఇసుక రీచ్ అన్నింటిని ఆన్‌లైన్ చేస్తాం

- ఇసుక రీచ్‌లలో కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



**ఉప్పునుంతల, జనవరి 11 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మొల్గర గ్రామంలోని గల ఇసుక వాగును, పెద్దాపూర్ వాగును జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇసుక రీచ్ లను ఆన్లైన్ చేయనున్నట్లు, ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాడు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో కలిసి ఉప్పునుంతల మండలంలోని మొల్గర ఇసుక రీచ్‌లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో ఇసుక రీచ్‌లను ఆన్లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక తవ్వకాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవస్థను పర్యవేక్షించేందుకు ఇసుక రీచ్‌ల వద్ద పోలీస్, రెవెన్యూ అధికారులు విధుల్లో ఉంటారని వివరించారు. ఇసుక రీచ్ వద్దకు చేరుకునే వినియోగదారులు ముందుగా ఆన్లైన్‌లో నమోదు చేసుకున్న కూపన్లను సమర్పించాలి. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇసుకను ఆన్లైన్ ద్వారా పొందే విధానాన్ని మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ చర్యల వల్ల ప్రజలకు అవినీతి రహితంగా, సరళంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట అచ్చంపేట డి.ఎస్.పి శ్రీనివాసులు ఉప్పునుంతల ఎస్ఐ వెంకటరెడ్డి తహసిల్దార్ ప్రమీల, ఆర్ ఐ సుజాత, రెవిన్యూ పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో కూడళ్ల సుందరీకరణ వేగం పెంచండి

- బల్దియా కమిషనర్ ఇలంబర్తి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఆయా కూడళ్లలో కొనసాగుతున్న సుందరీకరణ పనుల వేగం పెంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోన్ పరిధిలో హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్, ప్రాజెక్ట్స్ సిఇ భాస్కర్ రెడ్డితో కలిసి మంగళవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సహ ప్రాజెక్టు విభాగంతో పాటు ఇతర విభాగాల అధికారులు ఆయన వెంట పర్యటనలో పాల్గొన్నారు. అనంతరం బల్దియా కమిషనర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో ఆయా ప్రధాన కూడళ్లలో చేపడుతున్న సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఐటి పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్ లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్, నగర జిహెచ్ఎంసి కి చెందిన పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

- రిటర్నింగ్ అధికారులు కరదీపిక పూర్తిగా చదవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలు అమలుపరచకూడదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు, ఎంపీడీవోలకు, ఎంపీవోలకు, నామినేషన్స్, స్క్రూట్ని, ఉపసంహరణ, బ్యాలెట్ పత్రాల ముద్రణ , గురించి, ఆర్ఓలకు సంబంధించిన విధుల గురించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వచించాలని, ఎన్నికల నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రిటర్నింగ్ అధికారులు తప్పక కరదీపికను పూర్తిగా చదవాలని, అప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతారని అన్నారు.ఎలాంటి సందేహాలున్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్ని, ఉపసంహరణ ప్రక్రియలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు.సమయపాలన పక్కాగా పాటిస్తూ ఎన్నిక ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ లలో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాలని, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తుల తో పాటు నోటా సింబల్ కూడా తప్పనిసరిగా చేర్చాలని సూచించారు.ఎలాంటి ఆక్షేపణలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు.ముందుగా మాస్టర్ ట్రైనర్ రమేష్ ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జడ్పీ సీఈవో వివి.అప్పారావు, స్పెషల్ అధికారులు, ఆర్వోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# కొత్త ఆదాయపు పన్ను బిల్లు

ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు పన్ను విధానం సింపుల్‌గా అర్థమయ్యేలా.. వివాదాలకు తావులేకుండా ఉండేందుకు.. కొత్త ఆదాయపు పన్ను బిల్లును తీసుకొస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక దీనిని ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే సభ ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు. నిర్మలా సీతారామన్ ప్రకటన చేసిన తర్వాత కొద్ది రోజుల కిందటే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ కూడా సంబంధిత బిల్లుకు ఆమోదం తెలిపింది. తర్వాత పార్లమెంటులో ఆమోదం కోసం తీసుకొస్తారు. ఆ తర్వాత పార్లమెంట్ స్టాండింగ్ కమిటీకి పంపించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు పార్లమెంట్ బడ్జెట్ తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగియనున్న నేపథ్యంలో.. ఈ రెండు రోజుల్లో దీనిని తీసుకురాకపోవచ్చు. ఇక రెండో విడత సమావేశాలు మార్చి 10- ఏప్రిల్ 4 మధ్య కొనసాగనున్నాయి. అప్పుడే ఇక పార్లమెంట్ ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే.. ఈ కొత్త ఐటీ బిల్లు ఏంటో అందరూ.. ముఖ్యంగా టాక్స్‌పేయర్లు కచ్చితంగా తెలుసుకోవాలి. దీని ప్రధాన ఉద్దేశం ఐటీ చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ.. నిబంధనలు అన్నీ ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చేయడమే. నిర్మలా సీతారామన్ కూడా ఇదే చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్ను నిబంధనల్లో సగానికిపైగా తగ్గిస్తామని.. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు. అయితే కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఇంకా.. భారత పన్ను వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తుందని భావిస్తున్నారు. ఇక్కడ ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాల్లో వివిధ టాక్స్ శ్లాబులు ఉండగా.. దీనిని కూడా ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు భవిష్యత్తులో ఏమైనా నిబంధనలు మార్చొచ్చన్న వాదన కూడా వినిపిస్తోంది. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం, 1961.. ఆరు దశాబ్దాల కిందట తీసుకొచ్చింది. దాంట్లో మొత్తం కలిపి 298 సెక్షన్లు, 23 అధ్యాయాలు ఉన్నాయి. వీటిల్లోనే ప్రత్యక్ష పన్నులు, కార్పొరేట్ టాక్స్, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్ అని ఇలా చాలానే ఉన్నాయి. ఈ చట్టాన్ని మరింత సరళంగా, సంక్షిప్తంగా, సులభంగా అర్థం చేసుకునే విధంగా మార్చాలని భావించిన కేంద్రం.. కొత్త ఆదాయపు పన్ను బిల్లుపై పనిచేస్తూ వచ్చింది. దీని కోసం గతేడాది బడ్జెట్ సమయంలోనే ప్రకటన చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి.. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (CBDT) నేతృత్వంలోనే అంతర్గతంగా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇక్కడే ప్రజాభిప్రాయాలు, సలహాలు ఆహ్వానించింది. వీటిని పరిగణన లోకి తీసుకొని ఇప్పుడు కొత్త బిల్లు రూపొందించినట్లు తెలుస్తోంది.




బడ్జెట్- 2025లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. ఆదాయపు పన్ను చట్టం- 1961కి ఇక చరమగీతం పాడి.. కొత్త పన్ను చట్టం తెచ్చే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. బడ్జెట్‌లోనే కొత్త ఆదాయపు పన్ను బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తీసుకురానున్నట్లు కూడా చెప్పారు. అయితే ఈ ఆదాయపు పన్ను బిల్లు అంటే ఏంటి.. టాక్స్ పేయర్ ఏం తెలుసుకోవాలి అనేది చూద్దాం.



# ట్రంప్ మరో షాక్.. బంగారం ధరలో ఊహించని మార్పు.. తులం గోల్డ్ ఎంతకు చేరిందంటే?


బంగారం ధరలు చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో గోల్డ్ రేట్లు రికార్డు స్థాయిలో పుంజుకుంటున్నాయి. రోజురోజుకూ సరికొత్త గరిష్టాల్ని తాకుతూ చుక్కలు చూపిస్తున్నాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సామాన్యులు అసలు బంగారంవైపు చూడటమే మానేశారు. పెళ్లిళ్ల సీజన్‌లోనూ డిమాండ్ అంతలా లేదని చెప్పొచ్చు. సాధారణంగానే భారతీయులకు బంగారం అంటే ఎంతో ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా మహిళలు పండగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల సమయంలో గోల్డ్ జువెల్లరీ ఎక్కువగా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. కానీ ఇటీవల గోల్డ్ రేట్లు రికార్డు స్థాయిలకు పెరుగుతున్న క్రమంలో డిమాండ్ తగ్గింది. ముఖ్యంగా అమెరికా ప్రెసిడెంట్ రోజుకో కొత్త ప్రకటన చేస్తుండటంతోనే అంతర్జాతీయంగా అస్థిరత నెలకొంటోంది. ఇటీవల మెక్సికో, కెనడా, చైనా ఉత్పత్తులపై తమ దేశంలో దిగుమతి సుంకాల్ని విధిస్తామని ప్రకటించడంతో మొదలైన ఈ అనిశ్చితి.. ఇప్పుడు తాజాగా స్టీల్, అల్యూమినియం దిగుమతులపై అన్ని దేశాలపైనా 25 శాతం టారిఫ్స్ ప్రకటించడం సంచలనంగా మారింది. దీంతో ఆయా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు పడిపోతున్నాయి. వెరసి సంక్షోభ సమయంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా మారుతోంది బంగారం. దీంతో ఇటు పెట్టుబడులుపెరిగిపోతున్నాయి. దీంతోనే గోల్డ్ రేట్లు కూడా గరిష్ట స్థాయిలకు పెరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో చరిత్రలో తొలిసారి స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు (31.10 గ్రాములు) 2900 డాలర్ల మార్కు దాటింది. అక్కడితో ఆగకుండా ఇంకా పెరుగుకుంటూ పోయింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో ఇది ఏకంగా 2935 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ ధర 31.16 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ స్థిరంగా రూ. 87.48 వద్ద ఉంది. దేశీయంగా గోల్డ్ రేట్ల విషయానికి వస్తే రోజూ పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 350 పెరగడంతో తులం రూ. 79,800 వద్ద ఉంది. దీనికి ముందు వరుసగా రూ. 150, రూ. 250, రూ. 950, రూ. 1050 చొప్పున పెరిగింది. ఇక 24 క్యారెట్స్ గోల్డ్ రేటు 10 గ్రాములు రూ. 87,060 వద్ద ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్స్ పసిడి ధర 10 గ్రాములకు రూ. 79,950 వద్ద ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి ధర తులం రూ. 87,210 కి చేరింది. మరోవైపు వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. ఢిల్లీలో కిలోకు రూ. 99,500 వద్ద ఉండగా.. హైదరాబాద్ మార్కెట్లో రూ. 1.07 లక్షల వద్ద ఉంది.

# మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్

పెట్టుబడులకు మన కోసం ఎన్నో ఆప్షన్లు ఉంటాయి. ఇందులో రిస్క్ లేకుండా రిటర్న్స్ అంటే.. కేంద్ర ప్రభుత్వ పథకాలు, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటివే ఉంటాయి. రిస్క్ ఉన్నా మంచి రిటర్న్స్ కోసం చాలా మంది స్టాక్ మార్కెట్లు సహా మ్యూచువల్ ఫండ్లు వంటి వాటిని ఎంచుకుంటుంటారు. అయితే మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ ఉన్నప్పటికీ దీర్ఘకాలంలో మాత్రం మంచి లాభాలు వస్తాయని చెబుతుంటారు. పాస్ట్ రిటర్న్స్ హిస్టరీ చూస్తే ఇది అర్థం అవుతుంది. అయితే మ్యూచువల్ ఫండ్లలో కాంపౌండింగ్ ఎఫెక్ట్ కీలకంగా ఉంటుంది. ఈ కారణంతోనే ఏళ్లు గడుస్తున్న కొద్దీ మ్యూచువల్ ఫండ్లలో సంపద పెరుగుతూ పోతుంటుంది. ఇప్పుడు మనం గత ఐదేళ్ల వ్యవధిలో స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ రిటర్న్స్ ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం. స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ అన్ని 21 పథకాలు.. గత ఐదేళ్లలో రెట్టింపు రిటర్న్స్ అందించడం విశేషం. వీటిల్లో క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ అన్నింటికంటే ఎక్కువగా వార్షిక రాబడి ఇచ్చింది. ఐదేళ్లలో సగటున ఇక్కడ 34.50 శాతం చొప్పున రిటర్న్స్ వచ్చాయి. అంటే ఇక్కడ నెలకు రూ. 1000 చొప్పున సిప్ చేస్తే.. ఇప్పుడు చేతికి రూ. 1.37 లక్షలు వచ్చాయి. పెట్టుబడి విషయానికి వస్తే ఏడాదికి రూ. 12 వేల చొప్పున ఐదేళ్లకు రూ. 60 వేలుగా ఉంటుంది. అంటే రూ. 60 వేలపై రూ. 1.37 లక్షలు అంటే రూ. 77 వేల లాభం వచ్చింది. దీని తర్వాత బంధన్ స్మాల్ క్యాప్ ఫండ్ 31.95 శాతం చొప్పున రిటర్న్స్ అందించింది. ఇక్కడ నెలనెలా రూ. 1000 సిప్ చేసిన వారికి ఐదేళ్లలో రూ. 1.29 లక్షలు వచ్చాయి. నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్‌లో రూ. 1000 సిప్‌పై రూ. 1.26 లక్షలు వచ్చాయి. ఫ్రాంక్లిన్ ఇండియా స్మాలర్ కంపెనీస్ ఫండ్‌లో కూడా ప్రతి నెలా 1000 చొప్పున సిప్ చేసిన వారికి రూ. 1.18 లక్షలు అందాయి. ఇందులో టాటా స్మాల్ క్యాప్ ఫండ్ కూడా ఉంది. ఇక్కడ ప్రతి నెలా రూ. 1000 సిప్ చేస్తే 27.76 శాతం వార్షిక రాబడి చొప్పున చేతికి రూ. 1.17 లక్షలు వచ్చాయి. ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ స్మాల్ క్యాప్ ఫండ్‌లో 27.41 శాతం వార్షిక ప్రాతిపదికన అందగా.. రూ. 1000 సిప్ చేసిన వారికి రూ. 1.16 లక్షలు వచ్చాయి. హెచ్‌డీఎఫ్‌సీ స్మాల్ క్యాప్ ఫండ్‌లో వార్షిక ప్రాతిపదికన 27.16 శాతం లెక్కన రూ. 1000 సిప్ చేసిన వారికి రూ. 1.15 లక్షలు అందాయి. డీఎస్పీ స్మాల్ క్యాప్ ఫండ్‌లో 1000 సిప్‌పై రూ. 1.10 లక్షలు వచ్చాయి. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ స్మాల్ క్యాప్ ఫండ్‌లో రూ. 1000 సిప్‌పై రూ. 1.09 లక్షలు వచ్చాయి. ఇక ఎస్బీఐ స్మాల్ క్యాప్ ఫండ్‌లో రూ. 1000 సిప్‌పై రూ. 1.02 లక్షలు వచ్చాయి.



మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేవారు దీర్ఘకాలంలో మంచి లాభాలు అందుకుంటారని నిపుణులు చెబుతుంటారు. అయితే మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్ ఫండ్స్‌తో పోలిస్తే స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో కాస్త రిస్క్ ఎక్కువ అంటుంటారు. అయితే ఇప్పుడు మనం రూ. 1000 సిప్‌తో ఐదేళ్లలో అద్భుతమైన రిటర్న్స్ అందించిన ఫండ్స్ గురించి తెలుసుకుందాం. దేంట్లో ఎంత రాబడి వచ్చిందో చూద్దాం.



# వేసవికి ముందే భానుడి భగభగలు

## పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్:** వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగమంటున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ -హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పింది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



# హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

## అందరూ ముందుకు రావాలని ప్రధాని కీర్ స్టార్మర్ పిలుపు

**లండన్:** బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించుకోవాలని పిలుపునిచ్చింది. 'హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు' అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చన్నారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ఎలాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

# కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్: ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

# 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర





**65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు**

హైదరాబాద్: సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందుకోనున్నాడు. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

# అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !



వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంతం సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

జనంసాక్షి www.janamsakshi.org | బుధవారం 12 ఫిబ్రవరి 2025

# రైతులు అధిక లాభం వచ్చేలా వ్యవసాయ సాగు చేయాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ముదిగొండ మండలం గోకినేపల్లిలో రైతులను కలిసి మాట్లాడిన కలెక్టర్**





**ముదిగొండ, ఫిబ్రవరి11 (జనంసాక్షి):**

ఉన్న భూమి వనరుల నుంచి రైతులు అధిక ఆదాయం సంపాదించేలా వ్యవసాయ సాగు చేయాలని, అధునాతన పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్, ఇతర సమస్యలపై రైతుల వెంబటి పంట పొలాల్లో బురదలో చెప్పులు లేకుండా నడుస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న లక్ష 34 వేల మంది రైతుల వరకు ఖమ్మం జిల్లాలో రుణమాఫీ జరిగిందని, ఆధార్ కార్డు వివరాల నమోదు, బ్యాంకు సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణమాఫీ అందలేదని, సంబంధిత రైతుల జాబితా ప్రభుత్వానికి పంపామని అన్నారు. జిల్లాలో సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి బోనస్ క్రింద దాదాపు 140 కోట్లు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం పెండింగ్ బోనస్ వివరాలను రైతుల వారిగా ట్రాక్ చేయాలని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదిస్తూ త్వరలో రైతులకు పెండింగ్ బోనస్ చెల్లిస్తామని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఇప్పుడు అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అవకాశం వస్తే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం లో భూమి తక్కువగా నమోదయిందని తెలుపగా, ఎంజాయ్మెంట్ సర్వే చేసి సమస్య పరిష్కారానికి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల బ్యాంకు వివరాలు సరిగ్గా నమోదు కాలేదని పంపినప్పటికి బ్యాంకులలో పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే సంబంధిత రైతుల వివరాలను సవరించి దరఖాస్తులను బ్యాంకు మేనేజర్ లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేసే రైతు రుణ మాఫీ, సన్న రకం ధాన్యం బోనస్, రైతు సంక్షేమ పథకాల డబ్బులు ఎట్టి పరిస్థితుల్లో ఇతర రుణాల క్రింద జమ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలో 3 వేల జనాభాకు ఒకే స్మశాన వాటిక ఉందని, మరో స్మశాన వాటిక ఏర్పాటుకు గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని, తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఎటువంటి పంటలు సాగు చేస్తున్నారు, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు, వ్యవసాయ అధికారుల తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. పాల దిగుబడి వచ్చే విధంగా చూడాలని, పాలల్లో కొవ్వు శాతం అధికంగా వచ్చేలా పశువులకు మేత వేయాలని కలెక్టర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే విధంగా రెండు మట్టి రోడ్లను వేస్తామని, తర్వాత డాంబర్ రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ సునీతా ఎలిజిబెత్,ఏవో వేణు యాదవ్, ఆర్ ఐ వహిదా, ప్రసన్నకుమార్, ఏఈవో మౌనిక, కార్యదర్శి పావని, రైతులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**జిల్లా వైద్యాధికారి వెంకటరమణ**

**సైదాపూర్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**



సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది విధుల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ హెచ్చరించారు. మంగళవారం సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఫిర్యాదులు వస్తున్నాయని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. నార్మల్ డెలివరీలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సూపర్వైజర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లను తనిఖీలు చేయాలని సూచించారు మాత సంరక్షణ, మలేరియా, వ్యాధి నిరోధక టీకాలు, హెచ్ఐవి, టీబి తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ ను తొలగించి ఆయన స్థానంలో వెన్నంపల్లి సబ్ సెంటర్ వైద్యుడు కృష్ణారావును నియమించినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, జిల్లా ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్, పిహెచ్సి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

**విద్యార్థులను ఆరా తీసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**గంభీరావుపేట, ఫిబ్రవరి 11( జనం సాక్షి ):**



రెసిడెన్షియల్ విద్యాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? మెనూ పాటిస్తున్నారా? అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు పరిశీలించారు. అనంతరం కిచెన్, స్టోర్ రూమ్ లో ఆయా ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థినులు రివిజన్ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ఇంకా ఏ ఏ సౌకర్యాలు కావాలో అడిగి తెలుసుకున్నారు. పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో నిత్యం చదవాలని పిలుపు నిచ్చారు. ప్రతి సబ్జెక్టులో వచ్చే సందేహాలు ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సృజన,ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాపై ఉక్కుపాదం మోపాలి

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణపేట జిల్లా పరిధిలో ఇసుకసురూలపై ఉక్కు పాదం మోపి కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ జిల్లా అధికారు లకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశించారు. జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధ నల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తు న్నాయని తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద పిడిపిపి యాక్ట్, మైన్స్ యాక్టు కింద కేసులు పెట్టడం జరుగుతుందనీ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా,నిరో ధించేందుకు ప్రజలు డయల్ 100 కు కాల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లా లో ఎవరైనా, ఎక్కడైనా ఇసు కను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామ న్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయిం చిన ఇసుక రీచ్‌లు,స్టాక్ పాయింట్ల వద్ద భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవ రైనా అక్రమంగా ఇసుక తర లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు,విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటు వంటి వారిపై క్రమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లీంలకు తీరని నష్టం

**జిల్లా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యుడు షేక్ జహంగీర్**

**వనపర్తి,ఫిబ్రవరి11 (జనంసాక్షి):**



వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో చట్ట సవరణలకు ప్రతిపాదించి,వక్ఫ్ బోర్డుపై దుష్ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నేత, షేక్ జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1995 వక్ఫ్ యాక్ట్‌లోని ముస్లీం మైనార్టీల ధార్మిక సంస్థల ఆస్తులకు సంబంధించిన 44 సవరణలను కేంద్రం ప్రతిపాదించిందని అన్నారు .మైనార్టీల సంక్షేమానికి వక్ఫ్ ఆస్తుల ఆదాయాన్ని ఖర్చు చేస్తున్న బవంతంగా లాక్కోడానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో పాటు అమిత్ షా కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు . అందుకే ఈ సవరణలు దుర్మార్గమైనవని తెలిపారు. ప్రజా వ్యతిరేకమైన ఈ బిల్లును తీసుకురావద్దని ప్రతి పక్షాలు పట్టుబట్టడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించారని పేర్కొన్నారు. గత పదేండ్లలో కూడా వక్ఫ్ బోర్డుకు అన్యాయం చేయాలని చూశారని,కానీ వారి ప్రయత్నాలను కేసీఆర్ సాగనివ్వలేదన్నారు. వక్ఫ్ బోర్డుకు అన్యాయం చేయడానికే కేంద్రం సవరణ బిల్లును తీసుకువస్తున్నదని, సవరణ లను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకి స్తున్నదని,కేసీఆర్ సైతం జేపీసీకి లేఖ రాశారని గుర్తుచేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో ముస్లిములకు తీవ్రనష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ముస్లీంల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా వారికి మోసం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా రాష్ట్ర మంత్రివర్గంలో ముస్లీం మైనార్టీకి స్థానం కల్పించ లేదన్నారు రాష్ట్ర జనాభాలో సుమారు

14 శాతం మంది మైనార్టీల్లో మంత్రి పదవికి సమర్థుడైన అభ్యర్థిని ఎంపిక చేయడానికి అడ్డంకి

ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని షేక్ జహంగీర్ హెచ్చరించారు.

# మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు 8 బంగారు, 5 వెండి పతకాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**





తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి కి చెందిన విద్యార్థులు,కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్లలో 8 బంగారు పతకాలు, 5 వెండి పతకాలు సాధించారు. ఈ పోటీలు కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించింది. బంగారు పతక విజేతలు ఎస్. దివ్య, 400 మీటర్ల పరుగులో,ఆర్. సంధ్య,లాంగ్ జంప్‌లో, ఎం. అమృత, జావెలిన్ త్రోలో, బి. ఇందుమతి, షాట్‌పుట్‌లో, ఎం. గాయత్రి, లాంగ్ జంప్‌లో అండర్ 20 విభాగం లో,కె. దివ్య, 400 మీటర్ల పరుగులో, పి. శ్రీవిధ్య, డిస్కస్ త్రోలో బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. వెండి పతక విజేతలు డి. బబిత, 400 మీటర్ల పరుగులో , జి. కృష్ణవేణి, లాంగ్ జంప్ లో, జె. కీర్తన, డిస్కస్ త్రోలో, ఎం. నవనీత, షాట్ పుట్ లో, డి. రాము, 400 మీటర్ల పరుగులో అండర్ 18 విభాగంలో ఎన్. రుత్విక, 400 మీటర్ల పరుగులో, వెండి పతకాలు ,సాధించారు. మరియు ఇద్దరు విద్యార్థులు స్టేట్ లెవెల్ కాంపిటీషన్ కి సెలెక్ట్ అయ్యారు. ఈ విధంగా ఉత్తమమైన ప్రతిభ తో ముందుకు సాగిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్స్, మీనా, డా. శ్రావణి తో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను, వారు గెలుపొందే విధంగా ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ రమాదేవిని అభినందించారు.

# ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చిట్యాల /మొగుళ్లపల్లి ఫిబ్రవరి 11 (జనంసాక్షి):**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించారు. మొగుళ్ళపల్లి మండలం ఇస్సీపేట, రంగాపురం గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులతో ముఖాముఖి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న క్రమంలో భూ సేకరణ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ పేట, రంగాపూర్, మేదర మెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాల్లో సుమారు 8.78 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే వెళ్తున్న క్రమంలో రైతుల నుంచి భూసేకరణ చేపట్టామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామన్నారు. రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా)ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటుకు మార్చాలని రైతులు కోరగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మార్చుటకు ప్రయత్నిస్తానని కలెక్టరు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కలెక్టర్ తమ వ్యవసాయ భూములను సందర్శించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే పి.డి దుర్గా ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.డీ సునీల్, ఆర్డీఓ రవి,తహసీల్దార్ సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం

**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 11(జనంసాక్షి):**



**రోటీ మేకింగ్ యూనిట్ ను ఆకస్మికంగా తనిఖీ.**

**మహిళా సంఘాలు అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలన్న కమిషనర్..**

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగం గా హనుమకొండ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ప్రాంతంలో మెప్మా వారి సహకారంతో ఏర్పాటు చేసిన లహరి చపాతి మేకింగ్ యూనిట్ ను కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహిస్తున్న తీరును సిబ్బం దిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓం శ్రీ భద్రకాళి గ్రూపు కు చెందిన సభ్యురాళ్ల విన్నపం మేరకు చపాతి తయారీ యూనిట్ ఏర్పాటు కు మెప్మా నుండి ఆర్థిక సహాయం అందజేసి సహకరించడం జరిగిందని, వినియోగదారుల అవసరాలను దృష్టి లో ఉంచుకొని యూనిట్ విస్తరించుకొదలిస్తే అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని బల్దియా అందిస్తుందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు కు ముందుకు వచ్చే ఔత్సాహిక ఎస్ హెచ్ జీ లను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు దక్కేలా లోన్ లను అందజేస్తూ సహకరించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టి ఎం సి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌లో పశువుల మందులు ప్రత్యేక్ష్యం..!

**రేగొండ, ఫిబ్రవరి 11 ( జనం సాక్షి):**



**ఎంత చెప్పినా మారని వీఎల్ఓ వైఖరి**

**అంటు ముట్టనట్లు వ్యవరిస్తున్న మండల పశు వైద్యాధికారి తీరు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పాడి రైతున్నలు**

రాజుల సొమ్ము రాళ్ళ పాలు అన్న సూక్తికి అద్దం పట్టినట్లుగా గోరికొత్తపల్లి మండల పశు వైద్యశాల విఎల్ఓ తీరు కనబడుతుంది. నోరులేని మూగజీ వాలను కాపాడాలనే సంకల్పం తో ప్రభుత్వం ఎన్నో కార్యకలాపాలకు శ్రీకారం చుడుతుంటే వీరి నిర్లక్ష్యపు వైఖరితో ప్రభుత్వ సంకల్పానికి తూట్లు పొదుస్తున్నారని చెప్పక తప్పదు లేదు. విషయంలోకి వెళ్తే ఒక వైపు పశువులకు అందించే ఔషదాల కొరత ఉందని పాడి రైతులు లబోదిబోమంటుంటే ఇక్కడ మాత్రం ఔషదాలు ఎక్కువై గ్రామ డంపింగ్ యార్డులో ప్రత్యక్ష మవుతున్నాయి. ఆ మందులకు గడువు తేదీ సైతం నెలల తరబడి ఉండడం గమనార్హం. అంటే మూగ జీవాలకు ఇక్కడి వైద్యులు అందించే సేవలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. దీనికి కారణం సదరు వైద్యుడు సమయానుసారంగా విధులకు రాక పోవడంతో అటెండరే అన్నీ తానై కొందరి రైతుల పేర్లను నమోదు చేసుకొని రికార్డుల్లో మాత్రం ఔషధాలను పంపిణీ చేసినట్లుగా చూపడం వల్లనే డంపింగ్ యార్డులో మందులు ప్రత్యేక్ష్యం అవుతున్నాయని అక్కడి పాడి రైతులు చెప్తున్నారు. ఇదంతా జరుగుతున్న కన్నెత్తి చూడకుండా మండల పశువైద్యాధికారి మౌనం ఎందుకు వహిస్తున్నారని..? రైతులు మండిపడుతున్నారు. డంపింగ్ యార్డులో ప్రత్యక్ష్యమైన మందుల వెనుక వున్న కారకులను గుర్తించి చర్యలు తీసుకోవాలని...పత్రికల్లో కథనాలకు కూడా స్పందించకుండా నిర్లక్ష్యపు పోకడకు పోతున్న అధికారులను సైతం విధుల నుండి బహిష్కరించి మూగజీవాల ఆరోగ్యాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి...

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**



: 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తో కలిసి మండల విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పదో తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించుట కోసం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు వారి పరిధిలోని రెండు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో సంభాషించి చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రతి పాఠశాల వారీగా చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలు మండల విద్యాశాఖ అధికారుల దగ్గర ఉండాలని మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి విద్యార్థుల స్థాయిని తెలిపి మార్చిలో వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ఇంటి వద్ద కూడా చదివించుటకు ప్రోత్సహించాలని అన్నారు. ఇప్పటివరకు చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు ఏ చర్యలు తీసుకున్నారో ఎంఈఓ లు పరిశీలించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు.

జిల్లా విద్యాశాఖ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు నుండి అందజేయబడినటువంటి 40 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రతి ఒక్కరు విధిగా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకి

చదువు యొక్క ఆవశ్యకతను తెలుపుతూనే ఒకవేళ ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు ఎలాంటి తొందరపాటు తప్పు నిర్ణయాలు తీసుకోకుండా జీవితం

యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసిజి ఈ అప్పని జయదేవ్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిర్ణయాలు తగవు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**నిజామాబాద్/ఆర్మూర్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**



: గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఆర్మూర్ శివారులోని చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించగల్గుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట డైలీ రిపోర్టును పంపించాలని,సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రాజు, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి,డీఎల్పీఓ ఏ.శివకృష్ణ, ఆర్.ఓలు,సహాయ ఆర్.ఓలు,ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# సెలక్షన్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**




గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం ఎల్లారెడ్డి, మధ్యాహ్నం బాన్సువాడ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల మొదటి దశ నిర్వహణ తీరుతెన్నులపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు. ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో ఆర్డీఓ ప్రభాకర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మాస్టర్ ట్రైనర్స్ నాగరాజు, సురేందర్, శ్రీనివాస్ లు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**ఎస్ రజనీకాంత్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక పీజేఆర్ డిగ్రీ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా 5వ మహాసభలను ఘనంగా నిర్వహించారు. మహాసభల ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి అమరవీరులకు నివాళి అర్పించారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రజనీకాంత్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నర్సింహారావు హాజరై మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేదని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఉన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు 8 వేల కోట్లకు పైగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని వాటిని విడుదల చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లాలో ఐటిఐ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ న్యాయ కళాశాలలను వెంటనే ఏర్పాటు చేయాలని కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్,కొత్త నరసింహులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ్, అజయ్, నాయకులు రాహుల్, నితిన్, మణికంఠ, నవీన్ ,విలాస్, ప్రశాంత్, సాయి గౌడ్, శ్రీకాంత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు

**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 11(జనం సాక్షి):**



కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రానున్న జడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణలో ఎన్నికల సంఘం సూచనల ఆదేశాల మేరకు పక్కాగా నిబంధనలు అమలు చేస్తూ పనిచేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

జిల్లాలో (18) జడ్పిటిసి స్థానాలకు (18) రిటర్నింగ్ అధికారులు, (193) ఎంపీటీసీ స్థానాలకు (63) మంది రిటర్నింగ్ అధికారులు, (63) మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందికి మాస్టర్స్ ట్రైనర్స్ రామయ్య, ప్రవీణ్ లతో ఉదయం, సాయంత్రం సెషన్స్ నిర్వహించడం జరిగిందని, ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా గాని ఫోన్ లో గాని క్లారిఫికేషన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు లేకుండా ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని, ప్రతి దానికి సమాధానం ఎన్నికల సంఘం జారీ చేసిన ఆర్వో బుక్ లో ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు

కలెక్టర్లు (స్థానిక సంస్థలు( లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కే.వీరబ్రహ్మచారి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తాం..

## 4.30 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (జనం సాక్షి) :**




ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుస్తామని శాసనసభ సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం కోట్ పల్లి మండలంలో 4 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సభాపతి ప్రారంభోత్సవాలు గావించారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో జిన్నారంలో 25 లక్షలు, కంకణాలపల్లిలో 35 లక్షలు, మాల్ శెట్టిపల్లి తండాలో 50 లక్షల సీసీ రోడ్డు, 23 లక్షల 44 వేల వ్యయంతో మండల ప్రాథమిక పాఠశాల భవనం నిర్మాణ, మన ఊరు మన బడి కింద మౌలిక వసతులు కల్పించి చేపట్టిన పనులుప్రారంభించారు. రాంపూర్ లో 35 లక్షలు, కొత్తపల్లిలో 35 లక్షలు, ఎన్నారం లో 40 లక్షలు, ఎనికెపల్లిలో 25 లక్షలు, ఖరీంపూర్ లో 20 లక్షలు, బార్వాద్ లో 50 లక్షలు, మద్గుల్ తాండాలో 15 లక్షలు, మోతుకుపల్లిలో 40 లక్షలు, నాగసాన్ పల్లి తండాలో 20 లక్షలు, బీరోల్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లను సభాపతి ప్రారంభించారు. సభాపతి పర్యటనలో భాగంగా కోట్ పల్లి తహసిల్దార్ కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి, సిపిఓ అశోక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్ , పంచాయతీ రాజ్ ఇఇ సత్యనారాయణ రెడ్డి, డిఇ జితేందర్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



సహకార భారతి ఆధ్వర్యం లో నారాయణ పేట పట్టణం లో ఈనెల 13 న జరుగు చేనేత కార్మికులు సమావేశం న్నీ జయప్రదం చేయాలని అఖిల భారత సహకార భారతీ చేనేత విభాగం కో కన్వీనర్ కే.శ్రీనివాస్ కోరారు. మంగళవారం నారాయణపేట మండలం లో నీ కోటకొండ,పేరపల్ల లో జరిగిన చేనేత కార్మికుల సన్నాహక సమావేషంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులసమస్యలనుప్రభుత్వముపరిష్కరించాలని ప్రస్తుతం నడుస్తున్న త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ లో ప్రభుత్వం మూడు సంవత్సరముల నుండి రెండు సంవత్సర ములు,ముగ్గురు సభ్యుల నుండి ఇద్దరిని చేయడం, రూపాయలు 2200 నుండి రూ 1800 లు తగ్గించడం చూస్తుంటే ప్రభుత్వ విధానం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే సహకార భారతి రాష్ట్ర శాఖ తరుపున త్రిఫ్ట్ ఫండ్ ను గతంలో ఉన్నట్లు మూడు సంవత్సరములు ఉండాలి ముగ్గురు సభ్యులకు ఉండాలి ఒక మొగ్గానికి రూపాయలు 4000 లు కార్మికులు కట్టే విధంగా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమములో సొసైటీ కార్యదర్శి యంగలి రఘురాములు,కొంగరి రాములు, సాకలి రామకృష్ణ, భోగం భాస్కర్, కెంచె నారాయణ, సాక బాలస్వామి, సాక ప్రవీణ్,సంగరాములు సంతోష్,రాములు,వెంకటేష్ పాల్గొన్నారు.

# కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 11 (జనం సాక్షి):**



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొగుళ్ళపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల హాజరు నమోదు పట్టిక, ల్యాబ్, ఫార్మాసి, వార్డులను తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆరోగ్య సేవలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. అత్యవసర సమయాలలో ఉపయోగించే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సేవలుకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, డైనింగ్ హాల్, విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్నం భోజనంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతి రోజు భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత డైట్ మెనూ కచ్చితంగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతి రోజు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, తహసీల్దార్ సునీత, ప్రత్యేక అధికారి శారద, ఏటీపీ లు ప్రభాకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# శేషంపల్లి గ్రామాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**మల్దకల్ ఫిబ్రవరి11(జనంసాక్షి)**



మండల పరిధిలోని శేషంపల్లి గ్రామానికి కేంద్ర అధికారుల బృందం మినిస్టర్ ఆఫ్ హోమ్ అఫైర్స్,నుండి వివిధ శాఖల సెక్షన్ అధికారులు సందర్శించారు. దీపక్ వర్మ,అమిత్ వర్మ,మహేష్ లాల్,మయాంక్ రంజాన్ పాల్, బృందం సభ్యులకు మంగళవారం గ్రామపంచాయతీ శేషంపల్లి మాజీ సర్పంచ్,మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బృందం సభ్యులు గ్రామంలో రెండు రోజుల పర్యటన ఉంటుందని తెలియజేశారు. రెండు పథకాల పైన ఆరా తీశారు. మొదటి పథకం స్వచ్ఛభారత్ మిషన్,రెండవ పథకం చేయుత పెన్షన్లు. గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్స్,వ్యక్తిగత,సోక్ పిట్స్ తనిఖీ చేశారు. పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పెన్షన్ కు సంబంధించి సమాచారం తెలుసుకోవడం జరిగింది, పెన్షన్లు సరైన సమయానికి వస్తున్నాయా లేదా,ఏమైనా ఇబ్బంది ఉందా, పెన్షన్ ఊర్లో ఎవరు పంచుతు న్నారు,ఇట్టి డబ్బులను మీరు ఎందుకు ఉపయోగి స్తున్నారుని అడగడం జరిగింది. లబ్ధిదారులు కొందరు తమ వ్యక్తిగత అవసరాల కోసం, ఇంకొందరు ఆరోగ్యం బాలేనందున ఆసుపత్రి ఖర్చులకోసం ఉపయోగిస్తున్నామని తెలిపారు. బృందం వెంటమాజీ సర్పంచ్,ప్రతాప్,మండల పంచాయతీ అధికారి రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి, టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలి




**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**లింగాల, ఫిబ్రవరి 11(జనంసాక్షి):**

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని రాయవరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగోలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రైతే రాజు లక్ష్యంతో రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పంట పెట్టుబడి కింద కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు రెండు పంటలకు కలిపి ఏడాదికి 10 వేలు ఇస్తే తాము రైతు భరోసా పేరిట 15వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారని, యాసంగి పంటకు ఇప్పటివరకు రైతు భరోసా చాలామంది రైతులకు ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ డబ్బులు చాలామందికి అందలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా అధికారులను కాంగ్రెస్ నేతలను గ్రామాలలో నిలదీయాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కోనేటి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 11 (జనం సాక్షి)**



చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తురకచెరువు, శ్రీరామ్ కుంట లను ఆయన పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ కోసం స్థానికులు తమ వంతు బాధ్యతగా సహకరించాలని సూచించారు. గత పది సంవత్సరాల కాలంలో మిషన్ కాకతీయ పథకాన్ని కింద నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి పరచామని తెలిపారు. చెరువుల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, చందు ముదిరాజ్, పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, ఏఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# బ్రిలియంట్ హైస్కూల్ లో ప్రిన్సిపాల్ అరాచకం

**బోడుప్పల్-జనంసాక్షి :** మేడిపల్లి పీఎస్ పరిధి బోడుప్పల్ లోని శ్రీ బ్రీలియంట్ టెక్నో హైస్కూల్ లో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. స్కూల్లో విద్యార్థులపై ప్రిన్సిపల్ రవీందర్ రావు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. విద్యార్థులను ప్రిన్సిపల్ రూమ్ కి పిలుచుకొని ప్రయివేటు పార్ట్స్ ను టచ్ చేస్తూ గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్నాడని విద్యార్థులు ఆరోపించారు. దీంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు స్కూల్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రిన్సిపల్ క్యాబిన్లో విద్యార్థులపై వికృత చేష్టలు చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలలో రికార్డు కావడంతో వీడియో వైరల్ గా మారింది. ప్రిన్సిపల్ ను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

జనంసాక్షి www.janamsakshi.org
బుధవారం 12 ఫిబ్రవరి 2025

# సంపత్ కుమార్ హామీని నమ్ముతున్నాం

## పెద్దధన్వాడలో రిలే దీక్షలకు విరామం



రైతులకు నిమ్మరసం ఇచ్చి విరమింపజేసిన అధికారులు

రాజోలి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న రిలే దీక్షలు తాత్కాలికంగా వాయిదా పడ్డాయి. ఈ విషయంలో పోలీసులు అక్రమ కేసులు పెట్టినా వెనక్కి తగ్గని రైతులు ప్రభుత్వ ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్పష్టమైన హామీతో ఆందోళన విరమించారు. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 20రోజుల పాటు 14 గ్రామాల ప్రజలు రిలే నిరాహార దీక్ష చేపట్టిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ పట్టణానికి వెళ్లిన ఆయా గ్రామ రైతులు ఫ్యాక్టరీ రద్దు చేయాలని సంపత్ కుమార్‌కు విన్నవించారు. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే తమ పంట పొలాలతోపాటు పాటు అక్కడి పర్యావరణం దెబ్బతింటుందని వాపోయారు. త్వరలోనే సీఎం దృష్టికి తీసుకెళ్లి ఫ్యాక్టరీ రద్దుకు సహకరిస్తానని, తుదవరకూ రైతులతోనే ఉంటానని ఆయన హామీచ్చారు. తన చొరవతోనే గద్వాల కోర్టు సముదాయం తరలింపు సమస్య పరిష్కారమైందని, పెద్దధన్వాడ సమస్యను కూడా దిలావర్‌పూర్ మాదిరి రద్దుచేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. దీంతో మంగళవారం రిలే నిరాహార దీక్షలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని తాత్కాలికంగా తమ పోరును నిలిపివేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ రామ్మోహన్, శాంతినగర్ సీఐ టాటాబాబు, ఎస్ఐ జగదీశ్వర్, ఆర్ఐ చంద్రకాంత్ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం ప్రజల కోసమేనని దీక్షను విరమించుకోవాలని కోరారు. అనంతరం అధికారులు దీక్ష చేస్తున్న మహిళలకు, రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

# రైతులకు పెద్దపీట

- రైతుల సంక్షేమం కోసం రూ. 55,256 కోట్లు వ్యయం చేసిన ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే రైతులకు మేలు
- పదేళ్ల కాలంలో రైతులకు బీఆర్ఎస్ చేసిందేమీ లేదు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని, రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సర కాలంలోనే రైతుల సంక్షేమం కోసం రూ. 55,256 వేల కోట్లు వ్యయం చేసిందని చిన్నారెడ్డి తెలిపారు. రైతు భరోసా ద్వారా సుమారు రూ. 40 వేల కోట్లు రైతుల ఖాతాలో నేరుగా జమ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి పంట కాలంలో 25 లక్షల 36 వేల మంది రైతులకు రూ. 20,617 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని చిన్నారెడ్డి తెలిపారు. రైతులకు మంచి చేయాలనే తపనతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం తపిస్తోందని, అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, రైతుల కోసం చేసింది ఏమీ లేదని చిన్నారెడ్డి ఆరోపించారు. అధికారం కోల్పోయిన తర్వాత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలుతున్నారని చిన్నారెడ్డి అన్నారు.

# హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

- అందరూ ముందుకు రావాలని కీర్ స్టార్మర్ పిలుపు

లండన్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించు కోవాలని పిలుపునిచ్చింది. 'హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు' అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చన్నారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ప్లాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

# 11వ వేజ్ బోర్డులో పదవి విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

- జీవన్ ప్రమాణ్ పత్రాలు ఇచ్చినా పెన్షన్లు జమ చేయరా?
- జనవరి నుంచి నిలిపి వేసిన రెగ్యులర్ పెన్షన్లు రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వెంటనే జమ చేయాలి
- రివైజ్డ్ పిపిఓ ఆర్డర్ కాపీలు వెంటనే ఇవ్వాలి
- వితంతు పెన్షన్లు తొందరగా పరిష్కారం చేయాలి
- సిఎంపిఎఫ్ కమీషనర్ ను కలిసి డిమాండ్ చేసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



(ప్రత్యేక ప్రతినిధి/ జనంసాక్షి)

సింగరేణి లో 2021 జూలై 1 నుంచి పదవి విరమణ చేసిన ఉద్యోగుల యొక్క సవరించిన పెన్షన్ ను వెంటనే చెల్లించాలని, అదేవిధంగా పెన్షన్ ఏరియర్స్ బకాయిలు కూడా చెల్లించాలని, జనవరి నుంచి నిలిపి వేసిన పెన్షన్లు వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి గుర్తింపు సంఘం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని సిఎంపిఎఫ్ కార్యాలయంలో కమీషనర్ పచౌరితో మాట్లాడి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఈ నెలలో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన రెగ్యులర్ పెన్షన్ ను జీవన్ ప్రమాణ్ పత్రాలు ఆన్ లైన్ లో ఇచ్చినప్పటికిని ఎందుకు జమ చేయలేదని ఆయన కమీషనర్ ను ప్రశ్నించారు. పెన్షన్లు జమ చేయక పోవడం వల్ల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన తెలిపారు, వెంటనే నిలిపి వేసిన రెగ్యులర్ పెన్షన్లు రిటైర్డ్ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, అదే విధంగా పదకొండవ వేజ్ బోర్డు లో దాదాపు వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగుల సవరణ పెన్షన్ ను వెంటనే చెల్లించాలని, పెరిగిన సవరణ పెన్షన్ ఏరియర్స్ కూడా చెల్లించాలని ఆయన కమీషనర్ ను డిమాండ్ చేశారు, రిటైర్డ్ ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాపీలు రాక చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారని, భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ పొందేందుకు రివైజ్డ్ పి.పి.ఓ కాపీ లేక పోవడం వల్ల వితంతు పెన్షన్ దారులు ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి వెంటనే రివైజ్డ్ పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాపీలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దన్ బాద్ లోని సిఎంపిఎఫ్ కమిషనర్‌కు లేఖను పంపుతామని, ఫిబ్రవరిలో రిటైర్డ్ ఉద్యోగుల 11వ వేజ్ బోర్డు పెన్షన్ బకాయిలు చెల్లించాలని లేకుంటే ఏఐటియుసి ఆధ్వర్యంలో గోదావరిఖని సిఎంపిఎఫ్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లభ్దిని సమిక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఆక్ష, ఆ శాఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# పెట్టుబడులు పెట్టేందుకు బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఆహ్వానం



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు ఆహ్వానం పలుకుతున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. బహ్రెయిన్ రాయబారి అబ్దుల్ రెహ్మాన్ అల్ గౌద్, బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ అల్ కుహేజీని ఆయన కలిసారు. స్కిల్స్ యూనివర్సిటీ, టి-హబ్, బహ్రెయిన్‌లోని టి-వర్క్స్ వంటి తెలంగాణ మార్గదర్శక కార్యక్రమాలను పునరావృతం చేయడంలో వారి ఆసక్తి నిజంగా ఉత్తేజకరమైనది! మా నైపుణ్యాల విశ్వవిద్యాలయం భవిష్యత్తుకు ఒక నమూనా, ఇక్కడ విద్య అనేది పరిశ్రమ-ఆధారిత విధానాల ద్వారా ఉపాధికి సజావుగా అనుసంధానం చేస్తోందని, తెలంగాణ అభివృద్ధి చెందుతున్న విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి రావాలని ఆహ్వానించారు. ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను పెంపొందించడంలో నైపుణ్యం, ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# ఇసుక ఫిల్టర్ స్థావరాలపై టాస్క్ 'ఫోర్స్'





- పోలీసుల మెరుపు దాడులు
- సుమారు 6 కోట్ల విలువైన ప్రాపర్టీ సీజ్
- పట్టుబడ్డ ఇటాచీలు, జేసీబీలు, ట్రాక్టర్ ట్రాలీలు
- పోలీసుల అదుపులో 32 మంది వ్యక్తులు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 11( జనం సాక్షి) : సంగారెడ్డి జిల్లాలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇసుక ఫిల్టర్ స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఇస్మాయిల్ ఖాన్ పేట్, బ్యాతోల్ గ్రామ శివారులలో కొంత మంది అక్రమార్కులు ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసుకొని, భూసారాన్ని తగ్గించే విధంగా మట్టిని తవ్వి, అందులోంచి ఇసుకను వడకడుతూ అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారన్నారు. మంగళవారం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్పెషల్ పార్టీ టీమ్స్ రెండు బృందాలుగా ఏర్పడి ఇస్మాయిల్ ఖాన్ పేట్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ స్థావరాలపై మూకుమ్మడిగా దాడులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ దాడులలో ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3 ఇటాచీలు, 2 జేసీబీలు, 5 ట్రాక్టర్ ట్రాలీ, 10 ట్రాక్టర్ ఇంజెన్స్ అలాగే బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3 ఇటాచీలను సీజ్ చేయడంతో పాటు మొత్తం 32 మందిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొరకు సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి స్పెషల్ టీమ్స్ కు జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు.

# మాల బంటిని హత్య చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలి

- కుల దురాహకారంతో రెచ్చగొట్టే సంస్కృతిని విడనాడాలి
- భార్గవి కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం.
- మాలబంటి కుటుంబాన్ని పరామర్శించిన చైతన్య మహిళా సంఘం



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) : మాలబంటి (వడ్లకొండ క్రిష్ణ)ను కుల దురాంహకారంతో హత్య చేసిన నిందితులను, సహకరించిన వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ కే.శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కులదురాంహకార హత్యకు గురైన వడ్లకొండ క్రిష్ణ కుటుంబాన్ని చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకొని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చి మాట్లాడారు. బ్రాహ్మణీయ బావజాలం ముసుగులో జరుగుతున్న హత్యలను ప్రభుత్వం అరికట్టాలన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా పరిగణించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ హత్యకు కేవలం కుటుంబ సభ్యులు మాత్రమే కాదని మొత్తం ఈ భావజాలాన్ని పెంచి పోషిస్తున్నది కుల పెద్దలేనని కుల దురాంహకారాన్ని రెచ్చగొట్టే సంస్క్రతిని విడనాడాలన్నారు. ప్రతి స్త్రీ తన జీవితంలో వివాహం విషయంలో సొంత నిర్ణయం తీసుకునే హక్కు ఉందని అలాగే భార్గవి బంటిని పెళ్ళి చేసుకొని జీవనం సాగిస్తున్న సమయంలో ఆమె భర్తను చంపే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. భార్గవి కుటుంబానికి నిందితుల నుంచి ప్రాణహాని ఉందని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు భార్గవి కుటుంబాన్ని ప్రబుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భార్గవి కుటుంబానికి న్యాయం జరిగే వరకు చైతన్య మహిళా సంఘం అండగా ఉండి ఆమె పక్షాన పోరాడుతుందన్నారు. కుల దురాహంకార హత్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించడంతో పాటు ఈ హత్యలకు ప్రత్యేక చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం హైద్రాబాద్ కమిటీ కో-కన్వీనర్ సత్య, కన్వీనర్ శ్రీదేవి, సభ్యులు సబిత, తిరుమ్మ, సావిత్రి, కిరణ్మయి, అరుణజ్యోతి, చింత పద్మలతో పాటు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, తెలంగాణ ప్రజాఫ్రంట్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు సుధాకర్రెడ్డి, న్యాయవాది ఏడిండ్ల అశోక్ తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370